శ్రీమత్.

అభినవ సరస్వతి.

—:(౦):—

[ఇదిమాసమున కొకసారి ప్రచురింపఁబడును.]

సంపుటము ౨. } జా న వా సు. సాధాసం॥ ఆషాఢం, శ్రావణము { సంచిక ౭–౮.

స్వవిషయము.

చదువరులారా!

ఈసంపుటము సకాలమునకుఁ దప్పక ప్రచురించుటకుఁ గృతనిశ్చయుఁడనై యున్న నాకుఁ బ్రస్సాట్కొ్రత్తదివచ్చి ప్రింటర్లు భయపడి యదిచూచెడివరకును ముద్రించగడకకుండుట తొలియంత రాయస్థ్మై యదియే పిలకలపెట్టినందున మార్చిలోనే ఫిబ్రవరి మార్చి సంచికలు రెండును దయారు చేయఁబడియె. ఏప్రియలున మజ్జాయకుసన్నిపాత గుణమేర్పడి జీవితాశవదిలియు ఈశ్వరానుగ్రహము వలన మరలఁగడతేరితి. అందుచేగదా మేనెలలోనే, యేప్రియల్ మే సంచికలు రెండును ప్రచురపడుట, జులై ప్రారంభమునుండియు నస్మత్పుత్ర కళత్రములకు బదేపదేకలిగెడి పాడువ్యాధులనుండి

ప్రకృతమీయాలస్యము కానయ్యె నేదియెట్లున్నను ముద్రాక్షరశాల యొకటి సమీపస్థమైనది. కావున నిఁక సకాలముననే పత్రిక వెలువడ వచ్చును. ఇందు రథకార విషయమయ్యె తరుచుగాఁ బ్రచురించుచుండుట కొందరి యభిప్రాయము- అదిపూర్తిగా విడచి గ్రంథాదులే ప్రకటించుచుండుట కొందరి యభిమతము. చదువరుల కందరికిని ననుకూలముగఁ బోవుట మాయాశయము. కావున మితముగాఁ దద్వ్యాస ప్రకటన జేయఁబడుచుండును ప్రకృతమున తత్సంపుటమం దారంభించిన గ్రంథములు సంపుటాంతమునకుఁ బూర్తిగాఁ దగినవి పూర్తిఁ జేయుటయుఁ గానిచో యాశ్వాసపూర్తియైనఁ జేయుటయు నావశ్యకము అందుఁ బెద్దగ్రంథములగుట రెండాశ్వాసములపూర్తికి వీరభాగవతమును నేకాశ్వాసపూర్తికి లక్ష్మీవిలాసమును గ్రంథపూర్తికిఁ జమత్కారమంజరి, కంసవధ, వత్సల నీతిశతకములును దగిన రీతిఁ బ్రచురించఁగడగి యవకాశము లేమిచే రథకారవిషయ మీసారి పూర్తిగా నెత్తనైతిని. ఆరథకారులమీఁది దావా మాత్రము సెప్టంబరు 15 తేదీని దప్పక విచారించఁబడును గావునఁ గులాభిమానులగు సజ్జనులందరును నా సరికి నర్సరావుపేటకు విచ్చేయఁ బ్రార్థితులు. కింక నిందరి ఘటాపంచాననులగు బ్రహ్మశ్రీ శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారు ప్రథమమునుండియుఁ దమకనుపుకొనెడియా పత్రికం గైకొనుచు రెండుపర్యాయములుగాఁ బాండవవిజయాది స్వకృతగ్రంథముల దయచేయుటయేకాక కొలదిదినములలో వ్యాసముగాని విమర్శనముగాని వ్రాసి పంపుదుమని తెలిపినందుకు నానందవారాధినోలలాడుచున్న వాడను.

సజ్జనులారా!

కం॥ పేరు బెట్టినదాదిగ।
నేఁ బడునటువంటి శ్రమము లేమని చెప్పుదుఁ గా।
బోఁబడె నిప్పటికయ్యవి।
రాఁబడుటం బ్రసన్న నర్సరాయునిపురికిఁ గా॥

సీ॥ పూటకూళ్ళ తింటి భుక్తిదుల్ లేకెంను
వేయించుచును నచ్చు విజయవాడ।
భయము నందుచునుంటిఁ బరిచితుల్ లేకేరు
బాపట్ల భారతీ ప్రసన్నందు।
సంచరించుచునుంటిఁ జాలపర్యాయముల్
బాపట్ల బెజవాడఁ బనులుగాక।
ప్రాపుఁజూచుచునుంటిఁ బూర్ణిమావాస్యల
కవ్వార్థలంపిన డ్డరుఁగ లేక।
యిట్టియిక్కట్లఁ బోఁగొట్టనెంచి యిపుడు।
భారతీదేవి బాపట్లబయలు వెడలి।
తనవిలాసము నర్సరాయునిపురమునఁ।
గానుపింపంగఁ జేసెఁదాఁ గరుణతోడ॥

ఆ॥ భారతీవిలాస ప్రసన్ననర్సారావు।
పేటఁ జేరె నాదు పేరింక।
సంతరాయమెడలి యభివృద్ధినొందదే।
రహి సకాలమునకుఁ బ్రచురమగుచు॥

సీ॥ పదపదార్థజ్ఞానభాగియ్యై పెనుండ
నబ్బిశెట్టికులుండు సుబ్బరావు।
శ్రద్ధచేతను బనుల్ సవరించుచుండంగ
నద్దంకియంకమ్మ యనునతండు।
చకచక నిజకార్యచతురుఁడై మెలగంగ
నల విన్నకోట రత్నాహ్వాయుండు।
అరుఁగ నేతన్మార్గ మనుసరించుచును వ
క్కలగడ్డ శ్రీరామవణిజసుతుఁడు।
నాదు పేరెకాక యీనాల్గుదెసలఁ।

గరముఁ జెలఁగెడి యాయాయి గ్రంథములును।
ముద్రితములౌచు జక్కఁగా భద్రయశముఁ।
దేవె యీగ్రోత్త్రపన్నులు దీవ్రముగను॥

కం॥ కరమల్పపుఁ గాలములో।
సురుచిరుఁడగు నబ్బి రెడ్డిసు బ్రాహ్మీమార్।
నెరప డె ప్రతినం దార్ సహ।
చరులుగా ముద్రించి యిచ్చి చక్కఁగఁ బేపర్॥

సీ॥ రహిని బెల్లంకొండ రామరాయుని గ్రంథములఁ
జదివి సద్గ్రంథముల్ చాలవరకుఁ।
ప్రఖ్యాతులై నట్టి పలుమంది జనులతోఁ
గలసి మెలసి మరింత చెలిమిఁ జేసి।
చెలఁగెడి ములుకుట్లకులుఁడు శ్రీలక్ష్మినా
రాయణశాస్త్రి కంట్రాక్టరగుచుఁ।
ప్రస్సులోపలి పనుల్ బల్ శ్రద్ధఁ జేయించ
నిందుండఁ దా నిశ్చయించెఁ గాన।
దూరపుం బ్రస్సులకుఁ బోయి తారుమారు।
లగుచుఁ గుందుచు నుండెడి యార్యులార।
నర్సరావ్ పేటకరుదెంచి నవ్యములగు।
నచ్చు పనులన్ని చేయించు మెచ్చునుండి॥

ఆ॥ పవలు రేయి కూడ భక్తిమైఁ బనిఁ జేసి।
రెండు మూడు నాళ్ళ రెండు నెలల।
పేబరచ్చు వేసి విఘ్నేశు చవితికి।
గృహము కనిచినట్టి కీర్తిఁ గొనిరి॥

తే॥ ఇల్లు ముద్రించి వడిఁ జేబరిడుత నెపుడు।
గొప్ప గ్రంథంబుల చ్ఛాత్తికొ నుతయశముఁ।
గ్రమముగా ద్రవ్యలాభముం గనుతెఁ జాల।
మంచిగా నర్సరాట్పురి మనుతెఁ బ్రస్సు॥

విధేయుఁడు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

వీరభాగవతము.

ద్వితీయాశ్వాసము.

కం॥ శ్రీకాంతచరణకమల । వ్యాకీర్ణమరందబంధురాయితహృదయా ।
రాకానిశాకరోపమ । తాకారవిహార యుల్లయాహ్వయధీరా । 1

తే॥ అవధరింపు మనంతరాఖ్యానసరణి । సంయములకను ధర్మప్రసంగమాని
వినుడుమునులార బ్రహ్మనాయునిచరిత్ర । జనుఁడుసద్గతినొందు నాకొనినమాత్ర 2

కం॥ శీలముబ్రహ్మనాయుని । లీలాకృత్యములు మందలించెడివారల్ ।
కాలునిదూతలపెడతల । కీలూడఁగఁ దన్నువారు కేరడములచేన్ 3

కం॥ ఆనలినాయతనేత్రుఁడు । మానసరూపమున నీకుమంజనియించెన్
గాన దదీయమహత్త్వవి । తానమువర్ణింప నవిధాతకువశమే 4

తే॥ కాన సంక్షేపరూపంబుగావచింతు । వినుఁడుమునులార వీనులవిందుగాఁగ
నని మహానటమకుటవియద్ధునీత । రంగభంగసముత్తుంగ గవమెసంగ 5

వ॥ ఇట్లని చెప్పందొడంగె 6

కం॥ శ్రీమించుదొడ్డనాయుని । భామినిశీలాంబ నియతిఁ బరమేశ్వరునిన్
నోమిననోమునఁబుట్టిన ॥ కామనిభుం బెంపుడిచ్చెగారుణ్యమునన్

తే॥ మరియు సంతులేకమానిని వెడనోము లెన్నినోమె నేని నేమిఫలము
గలుగుననుచుసాధ్వి గనకాద్రిచెన్నునిఁ గామితార్థదాతగాఁగనోమె 8

కం॥ ఆనోముఫలముచే న మ్మానిని గర్భంబుదాల్చి మహనీయకళా
నూనతమించెన్ భానునిఁ । బూనినప్రాక్సతివిధమునఁ బూర్ణద్యుతియై 9

సీ॥ గర్భస్థితార్భకాంగచ్ఛవిచ్ఛటలీల నాతిచూచుకములునల్లనయ్యె

జఠరడింభకుడుండుశయ్య పైఁగ్రమ్మనా మానినినూఁగారుగానఁబడియెఁ
గుక్షిశాబకుని దివ్యేక్షణకాంతినాఁ జెలిచెక్కుటద్దముల్ తెలివినొందె
నుదరబాలకరాజ యోగప్రసిద్ధినాఁ బడఁతికినిద్దురబహుళమయ్యె
జలధిశయనుని సత్కళాంశంబు పోలతి । కడుపుఁజేరుట గమనముల్ జడతనొందె
నమృతమయుఁడగుహరి హృదయమునసునికి వారిజాక్షికి నాహారవాంఛదొలఁగె 10

కం॥ ఈలీలలక్షణములా । చూలాలికిదినదినంబు జొప్పడ సుదతుల్
హేలావతిగర్భంబునఁ గేళిగతినున్నవాఁడు కృష్ణుండనుచున్

కం॥ రాకావిభునిఁజకోరము । లాకాంక్షింగోరునట్టులయ్యంగనగ
ర్భాకూపారనివాసు వి । లోకింపంగోరిరెల్లలోలాక్షులెదన్ 12

ఆ॥ నెలలుతొమ్మిదైన నెలతకునీళ్లాడ । సమయమయ్యెననుచుజలజముఖులు
గరిమనెదురుజూడ గర్భగోళస్థితుం డైనడింభకుం డహీనమహిమ 13

చం॥ ఒదుగుచునాల్గుమాసములకొక్కటిగాని జతత్వసంఖ్యము
ప్పదియునునారిటంగెలిచెఁ బన్నగశాయి నిజాంశగానినా
డిదిగలదేజగంబున ననేకులఁజూచితిమంచు నెల్లకో
విదులుగణింపనుండె నరవిందవిలోచనకుక్షి నాయుఁడున్ 14

కం॥ పదియునురెండబ్దంబులుఁ గుదురుగనిజజననిగర్భగోళంబున స
మ్మదముననుండియువాయుం । డుదితుఁడుగానున్నశుభముహూర్తములోనన్ 15

వ॥ మనంబుననిట్లనితలంచె 16

సీ॥ కనకాద్రిచెన్న నామనములోనీవున్న నాపన్నివారకుండనుచునెన్నఁ
దగియున్నవాఁడవై జగదీశ్వరుండవై గర్భభారముమాన్పి కావవయ్య
కడుపులోనిది జలగ్రంథియో గుల్మమో మేదురంబైన మహోదరంబొ
మూఢనామకతుందమో తుంబవాతమో కాకున్నఁ జూ లింతకాలమునకుఁ
బ్రసవమొందకయుండుటబాడియగునె । సుతులనిచ్చుటచాలు మీచూపువలన
బ్రతికియుండినసౌఖ్యముల్ బడయవచ్చు । నెన్ననెట్లైన నినుఁబాయఁజెన్నరాయ

వ॥ అనివిచారంబునొంది.

కం॥ ననుఁగావుమనుచుఁజెన్నుని । వనజాననగోరుచుండ వడిఁజనికలహా
శనమహానిగజతగిరవడి । ననియెంబొరిషదకోటులచ్చెరువందన్ 19

కం॥ ఫాలాక్షునీత్రిశూలము । కేలంగొని జగములెల్ల గెలువ సమర్థుం
డై లీలనొక్క మర్త్యుఁడు శీలాంబాగర్భవార్ధిఁ జేరె మహాత్మా 20

కం॥ శూలమొక నరుఁడు బట్టిన । జాలిం బడు జగములెల్ల సర్వేశ్వర నీ
జోలియిఁకేమున్న దనం । గాలారి మహోగ్రవృత్తిఁ గదలెన్ భువికిన్ 21

ఆ॥ భూమి కేగనున్న భూతేశ్వరునిఁ జూచి । మందిరమున నున్న మంత్రశక్తి
యాచటిపములు మాని హస్తముల్ ముకుళించి । రుద్రుతోడ నతి నిరూఢి బలికె 22

సీ॥ పరమేశ నీయాజ్ఞ శిరమున ధరియించి ధారుణీలోకంబుఁ జేరఁ బోయి
పాలమాచాపురీ పంచజనంబులు వెనగండ నామంత్రవిద్య పేర్మి
శీలాంబికాగర్భసింధువునింకింప నౌర్వాగ్నికల్ప విషౌషధములు
మూలికాతతులు సమున్నతధూమముల్ మత్త్రప్రధాన గంధోత్తములును
గొన్ని గొనిచని కడుపులోనున్న డింభ । కుని వధించెద నీక్షణంబున నెసంపు
తోంటి దుర్గాసురారులకంటె ఘనుఁడె । యల్పకార్యంబులకు మీరలరుగనేల 23

వ॥ అని శంకరునొడంబరచి మంత్రశక్తి కామగమనంబునఁ బాలమాచాపురంబు
నకుం జని తత్ప్రాంతంబున జజ్జిగాలాహ్వయంబగు నొక్క వాపికం జేరి తత్తీరంబున వటమ
హీరుహచ్ఛాయం గూర్చుండియున్నంత 24

కం॥ అలశీలాంబిక గర్భో । చ్చలనాయాసమున నిలువఁ జాలక చేటీ
జలజాక్షులతో నిట్లను । చెలియరొ నే నేగుదానఁ జెన్నునిఁ జేరన్ 25

ఆ॥ గజ్జిగాలబావి కమ్మనినీరింకఁ । ద్రావఁగలదొ లేదొ తరుణులార
తజ్జలములతోడఁ దనువు సంక్షాళించి । చెన్నకును బూజసేయుదాన 26

కం॥ తెమ్మని పంపిన సుడిగఫు । కొమ్మలు తద్వాపికరిగి కొనగన్నుల బా
ష్పమ్ములు జారన్ స్నానజ । లమ్ములకై దీర్ఘికాతలమ్మున డిగగన్ 27

ఆ॥ మంత్రశక్తి జూచి మానినులార మీ । కన్నులందు బాష్పకణములొలుకఁ
గారణంబదేమి గడపక చెప్పుడా । వెసలు దిగులుదీర్ప నేర్చుదాన 28

కం॥ అని పలికిన మంత్రింగనఁ । గనుగొని నిర్ధనుఁడు ధనముఁ గనుగొనుక్రియ న
వ్వనితనుఁ జేటికలిట్లని । వినయంబునఁ జెప్పి రెల్లవృత్తాంతంబున్ 29

సీ॥ దొడ్డనాయుండను దొరగల డాతని భార్య శీలమ్మనాఁ బరమసాధ్వి

ద్వాదశాబ్దంబులుదాటంగఁదరియయ్యెఁ జూలాలటంచునెంచుచుముదమున
నుండ నేఁడుకాంతయుదరంబులోపల నొప్పులుత్కటమయ్యెఁ దప్పిపుట్టె
మానవ్యక్తిలేదానలినాక్షికి మమ్మందరనుదల్లిమారుబెంచె
నతినబ్రతుకనినాఁడు మాబ్రతుకులేల । నిన్నిదినములువేకటినున్నఁ జిన్ని
వన్నెలాడులుగలరె మున్నెన్నఁడైనఁ । గన్నవిన్నవచింపుమాసన్నుతాంగి 30

వ॥ అనినమంత్రిశక్తివారలకిట్లనియె 31

ఆ॥ నేనపూర్వరాల నేటిదాననుగాను । హస్తినాపురంబునందుఁదొల్లి
గర్భభరముఁగాంచు గాంధారిపురిటింట । మంత్రసాని నేన మరియువినుఁడు॥ 32

కం॥ మధురానగరములోపల । మధుసూదనజననవేళ మత్సాహాయ్య
ప్రాపితంగాదె దేవకి । విధము బుధుల్ జెప్పవినరె వింతలెజగతిన్॥ 33

ఆ॥ అతనియన్నబుట్టినప్పుడు కంసుండు । జూడకుండ నామెమాలుదీసి
నొండుదానికడుపునుండి పుట్టఁగఁజేసి । మెప్పుదెచ్చుకొంటి మెలతలార॥ 34

వ॥ మరియు బాహ్లిక మత్స్య కేకయ సుధేష్ణ త్రిగర్త కళింగ పుళింద విదర్భ విదేహ పాంచాల శక యవన పాండ్య కర్ణాట కాంధ్ర మహారాష్ట్ర ఘూర్జరరాష్ట్రాధిపతులమందిరంబుల సూతికాకృత్యంబులం బేరుపడి వస్త్రమాల్యాభరణ పల్యంకికాగ్రహారంబులం బహూకరింపంబడియున్నదాన నింకవినుండు॥ 35

సీ॥ భువిఁజతుర్వంధ్యలఁ బుత్రులఁగనిపింతు గర్భదోషంబులు గడపనేర్తు
మాసాధికంబులు మాసలోపంబులు గర్భిణీజ్వరములు కాళ్లవాపు
సూతికాజ్వరములు శూలలు దాహంబు నిర్బద్ధములు మోహనిద్ర మూర్ఛ
బాలగ్రహంబు లపస్మారకూశ్మాండమారీగ్రహంబు లమాన్పనేర్తు
మందుమంత్రములను రెంటమాన్యురాల । శాబరోద్ధారయంత్రప్రశస్తమూలి
కాదివైద్యంబులకుఁ బేరునాదికాదె । యధిపుతోఁజెప్పిపిల్పింపుఁడతివలార॥ 36

కం॥ అనిచెప్పినమంత్రాంగన । వినయోచితవాక్యసరణి వినుచుభుజిష్యల్
మనుజేశునకెరుఁగించినఁ । దన యందలమిచ్చిపనిచె దాదుంతోడన్॥ 37

కం॥ చనిచేటికలమ్మంత్రిం । గనఁగాంచినమస్కరించి కాంతామణిమా
మనవివిని లెమ్ము మంచల । మునఁగూర్చుండుము మింకఁ బెక్కుముచ్చటలేలా॥ 38

వ॥ అనినవిని॥

సీ॥ ఆశీవిషవిషంబు లభినవాభీనంబు పసనైనపాషాణపంచకంబు
వత్సనాభముఖోగ్రవస్తుప్రతానంబు మర్దించికలిపినమందురసము॥
తిక్తకళింగనిషిక్తార్కధూతసమంతదుగ్ధాదినిర్మథితసార
నీరముల్ నించిననిర్మలస్ఫటికపాత్రికలుంచినట్టిపేటికయుఁదాను
మణిమయాందోళికము నెక్కిమంత్రిశక్తి పార్శ్వములరాజదూతికల్ పరువులిడగ
బౌరకాంతలుగుంపులై తేరిచూడ। నెత్తుమనిపల్కి వాహకులెత్తఁబోవ

చ॥ కదలకనున్నపొల్తుక నెగాదిగఁజూచి మరెందరెందరు
న్మదమున నెత్తఁ బర్వతసమానభరంబుననున్న వాహకుల్
బెదరి మహాత్మురాలొ కనుపించెడిభూతమొ యంచుజంకి త
త్పదయుగళంబుపైఁబడిన భామినిబల్కె దరస్మితాస్యయై॥ 41

ఆ॥ బోయులారమీరుపురహరాచ్యుత వారి। జోద్భవులనుతించుటుడిగిభక్తి
విధివిధానమనుచువేడ్కతో నెత్తిన। సొంపుమీర నెగయుఁజుల్కనగుచు॥ 42

వ॥ అనియివ్విధంబునంబల్కిన. 43

కం॥ సమధికసత్వస్ఫురణన్। దమమనములనమ్మి విధివిధానంబనుచున్
గ్రమమునబల్యాంకీ దం। డముభుజములఁబట్టి నెగసెనవతూలగతిన్॥ 44

వ॥ ఇట్లుచని రాజమందిరద్వారంబునఁనాందోళికావతరణంబుఁజేసి శుద్ధాంతకాం
తాజనంబులెదుర్కొననంతఃపురంబుప్రవేశించి విషప్రకల్పితరసాయనపాత్రంబులుంచి
నమందసంబుపార్శ్వంబుననిడుకొని గర్భవేదనాపరవశయైయున్నశీలాంబికంగనుంగొని.

ఆ॥ కరముఁబట్టిచూచిగర్భభారముఁజూచి మేనునివిరిచూచి మెలతలార
గొంతికడుపులోనగుల్మమున్నది దీనిఁ జించితివిసి మానజేయుదాన 46

కం॥ పిండంబుండినసుఖమై। యుండఁగనౌషధరసంబు యోజించెద నీ
గండంబుగడచి నవమా। ర్తాండునిక్రియఁదేజరిల్లునధికప్రభలన్ 47

ఆ॥ కాంతలారవినుడు కడుపులోఁగామినీ భూతమున్నరీతిఁబొలుపుమీరె
నుక్కుగోళ్ళదానిఁజిక్కబట్టినఖింతు నాజ్ఞయిమ్మటంచునతివబలుక 48

ఆ॥ ధారుణీశపత్ని వీరవిద్యాదేవి పూనఁబల్కెమంత్రసానిఁజూచి
మందురసములున్నమంత్రించిత్రావించు గోళ్ళఁగడుపుఁజించఁగూడదమ్మ 49

కం॥ అనవుడుఁబాషాణాదులు నినిచినపటికంపుపాత్రి నిక్కమొకరసా

యనమని చేనిచ్చిననది గొని త్రొంబూనునంతఁ గోశుకుపఠమునన్ 50

ఆ॥ తల్లికిట్టివిషముఁ ద్రావించునీశక్తి మాయమంత్రసానిమహిమలెల్ల
నెరుగదబల దీనికిది సోకకుండంగ నేనత్రాగువాఁడనింక ననుచు 51

చ॥ జననిముఖంబునన్ ముఖము జంఘులజంఘులు నాన నాసికం
బున నయనంబులన్ నయనముల్ శయయుగ్మమునందుఁ జేతు లిం
పెనయగళంబునన్ గళ మహీనతరోదరవీథిఁ గుక్షి నే
మనుజులు గానకుండఁగ నమర్చ నిజాంగము తద్విలీనతన్ 52

ఆ॥ మూర్ఛమునిగియున్న ముద్దరాలికి నవ్వి। షంబువోసె మంత్రసాని నేర్పు
మీర దద్రసంబు మెలఁత దేహము సోఁక। నీక త్రాగె నాయుఁ డేకతమున 53

కం॥ క్షితిగార వెల్లి శాకో। దితమగుచేదువలెమ్రింగి త్రేన్పె జగంబు
గ్ధతి మ్రింగి తొంటిగతి మా। న్యత బొందింపంగఁ జాలు నతనికి నరుదే 54

కం॥ లోహనిశాతనఖరస న్నాహంబున శిరము వ్రచ్చినన్ మోసమగున్
సాహసము షడ్గుణంబగు నీహరిణేక్షణలకంచు నెన్నిరి తపసుల్ 55

తే॥ అని విచారించి మస్తకంబంతరమునఁ బాదుకొల్పి పదంబులు బైలుసాఁపె
నుక్కుగోరులఁ దత్పదం బొడిసిపట్టఁ దలిరుబోఁడినిఁ దన్నె దంతములు విరుగ 56

కం॥ అంతట నయ్యంగన తన దంతంబులు వెదకుకొనె సులతరిఁ గాంచి దిగ
భ్యంతరము వెలుఁగఁ జేసి య నంతంబడె నాయుఁడటు లహఃపతినిభుఁడై॥ 57

సీ॥ శీలాంబికయు మూర్ఛఁ జెందిన నామంత్రి తరుణి బాలకుని పాదములు బట్టి
జలములు దెమ్మంచు జలజాక్షులను బిల్చి జలహారిదరి శిలాతలమునందుఁ
జేకొద్ది వేశిన శిలబగుల్చుచు మీది కెగసి చతుర్భుజుండగుచు మింట
నిలిచి యో చపలాక్షి నీకు నాతోఁ గొన్ని దినములకగు రణంబనిన వగచి
యాలతజొఁక్కి మదీయప్రయత్న మెల్ల బూదిలో వేల్పు హోమంబుపోల్కె నడఁగె
నింక నెట్టులనిర్జింతు నితని ననుచు ధాత్రి నొకచోటఁ బుట్టెఁ గ్రోధము వహించి 58

కం॥ నాయుఁడు మానవరూపం బాయతి ధరియించి బాలుడైఁ ధరపరియల్
బాయఁగ నా వివరంబునఁ బోయెం బాతాళమునకుఁ బూర్ణద్యుతితోన్ 59

ఉ॥ దండడినిద్ర మేల్కొను విధంబున మూర్ఛ మునింగి లేచి పూ
ర్ణేందునిభాస్య విభ్రమవహించి వడంకుచుఁ దత్ప్రసూతికా

మందిరసీమ సెల్లఁ బలుమారుగనుంగొని బాలకుండు లే
డెందులకేగె మంత్రిసతినిమ్ములవేడెదనంచునార్తయై 60

ఆ॥ వదనమెండఁ దీగెవంటిదేహము వాడ నడలుతొట్రుపడఁగ నడుమువ్రీఁగ
సొలసిగుండెలవసిశోకమాపగలేక తలకిరియేడ్చెఁ బికములులికిపడఁగ 61

కం॥ అంతఃపురకాంతలు దు । ర్దాంతభయంబునను మతులుదప్పి ధరిత్రీ
కాంతునకెరిగింపఁగ నతఁ డంతన్ వెదుకంగబంపె నన్వేషకులన్ 62

వ॥ వారలుచనిచని 63

సీ॥ రాజమార్గంబులు రచ్చలుద్యానంబు లంగళ్ళు గోపురద్వారవీథు
లాయుధశాల లధ్యయనార్థగేహముల్ మందురాస్థానముల్ మాఱుగులును
బ్రాచీనగంజాప్రపామఠంబులు చైత్యకావేశనములు గర్భాలయంబు
లగడుత లట్టళ్ళు హర్మ్యజాలంబులు వంతలు క్రొంతలు పసతు లరుగు
లమరమందిరములు సుపాశ్రమవలీక । పక్షకాచరణక్షౌమపాళికలును
జయగృహాళిందఖురళీనిశాంతములును । వెదకికానకజనులు నిర్విణ్ణులైరి 64

కం॥ అటబాలకుండువిలస । ద్వటమునసత్వరతనేగి బలిసద్మమునన్
జటులభుజంగమరాజ । స్ఫుటభోగంబునఁబరుండెఁబూరుషునిక్రియన్ 65

సీ॥ గరుడగంధర్వయక్షమరున్మహారాజికులు సిద్ధసాధ్యరుద్రులు విధాత్ర
శతములు మునులు దిక్పతులు ప్రజాపతుల్ నరపతుల్ ఖచరకిన్నరులు హరులు
విధులు రణార్భుతవీరులు శూరులు కద్రుతనూజతక్షకవిలిఖ్స
ఖులికాలకర్దకరోత్కటకపింగళప్రముఖఫణాధరప్రభులు నిధులు
కూర్మిఁగనుగొని యాబాలకుఁడు ముకుందు । నంశమునమానవాకారుఁడయ్యెఁగాని
పంచజనశాబకుంఃనిపలుకఁజనునె । నేడ్కనెటఁబుశ్చనుచు భావింపుచుండ 66

కం॥ జననియరిష్టోపాంతం । బుననొకబిలమున్న దానిఁబొడగని ధైర్యం
బునఁ దన్మార్గంబునఁజని । కనుగొనెఁబుత్రకుని నొక్కకాలాహిపయిన్ 67

ఆ॥ మేనుసెజ్జఁజేసిమిక్కిలి నిదురించు । బాలకునకుఁబట్టెఁబాపరేఁడు
పడగగొడుగుగాఁగఁ బార్శ్వంబులందున్న । బలియుఁ లితనిఁజూచిపాపమనరు 68

కం॥ కాకకిశోరముఁగాకియె । కైకొనిముద్దాడుఁగాక కాకార్భకమున్
ఘూకముబెంచునెయని యా । రాకేందునిభాస్య డగ్గరన్ గని ఫణియున్ 69

ఉ॥ సారెకుసారెకున్ ఫణముఁజూపుచు నూపుచు నుబ్బి ఖాదిరాం
గారనిభద్యుతుల్ వెడలఁగాయుకనుంగవలొప్ప ఘోరఫూ
త్కారపరంపరల్ నిగుడఁగా భయపెట్టుభుజంగమంబు చా
ప్పారసి యాసరోజముఖియప్పటిసభ్యులఁ జూచియిట్లనున్ 70

కం॥ ఓచతురాననులారా । నాచిన్నికుమారకుండు నాగేంద్రుపయిన్
నాచరనదూరకున్నా । డీచందముఁజూచిశిశువునీదగునాకున్ 71

కం॥ అనవిని చతురాననులి । ట్లనిరంబుజముఖి మలీమసాంగులముట్టన్
జను వెసుమనస్కులకు వేసఁ । జనిజలకంబాడిరమ్మశాబకు వేడన్ 72

కం॥ అని చెప్పినశీలాంబిక । జనితానంపమున స్నానజలములకై య
వ్వనభూమి వెదుక నల్లడఁ । గనుగొనఁబడవయ్యె విమలకాంతస్థలముల్ 73

సీ॥ కంటకభూములు కఠినస్థలంబులు ఖదిరకుడుంగముల్ గాగపొదలు
కలుషంపు నేలలు కాలెడిపుడములు క్రొత్తసున్నపురొంపిగులకరాలు
గోక్షురవ్యాపితక్షోణులు స్నుహీదుగ్ధదీర్ఘికాతీరముల్ తెల్లచౌడు
విషమప్రదేశముల్ విగతమార్గంబులు కత్తిరాగనులుఁగుమ్మొత్తుగాలి
యిట్టిదుర్గమధాత్రులందెల్ల వెదకి । యీవఁబోయినఁ దాగనీర్గేదటన్న
పలుకునిజమయ్యె నిదిపూర్వఫలముగాదె పనులికేమున్ననని భామభయమునొందె 74

కం॥ సొక్కునభయమునవిధుచే । జిక్కి తనూవల్లికాంతిఁజెడి చరణంబుల్
బొక్కిదిగులొంది తనకిఁక । దిక్కెవ్వండనుచు వాసుదేవునిఁ దగడేన్ 75

సీ॥ పాలమాచాపురిపతివైన చెన్ననిన్ భక్తిసేవించి నేభంగపడితి
నిన్నుమున్నిటి పెన్నిటిలోపలఁద్రోయ గడిదొంగవనుచునిన్గట్టి వేయుఁ
గార్చిచ్చుచేనీదు కాయంబుకప్పెక్క బలిమిమైనీమీదబండయెత్త
బీదవై పెరవారిబికిరమెత్తఁగఁబోవఁ బసిగాపనిన్నొక్కపాముమ్రింగ
నెగ్గులాడిననీకింతసిగ్గులేదు । విడుపుకోఁలుముద్రచ్చిరివెరపులేక
నెచ్చెలికిమెక్కఁగావిషమిచ్చినావు । ఇట్టిదామోదరునిగొల్వనేమిఫలము 76

వ॥ అనిమరియును—

కం॥ తనకర్మమునకు నినెన్న । మనిదూరుదు లోకరక్షకా ద్రుపదమహీ
శునిపుత్రి గావలేదే । కనకాంబరయంచునిన్నుఁగాంక్షింపంగన్ 78

ఆ॥ పరమపురుషనన్నుఁ బాలించెదేని ని । ర్మలజలంబులున్న మడువుఁజూపు
చూపకున్న నీస్వరూపంబుమదిలోనఁ । జేర్చి సమసినిన్నుఁ జేరుదాన 79

మ॥ అనినిర్ఘింపుచు నేత్రియుల్ మొగిచి యయ్యంభోజపత్రాక్షి తెం
పునఁ బ్రాణంబునకల్ల నచ్యుతుడు సంపూర్ణానుకంపారతిన్
దనకిర్వంకల దుగ్ధనీరములకుండంబుల్ దగంజేయఁ గ
న్గొని మోదంబునఁ దానమాడి నలుదిక్కుల్ జూచి విభ్రాంతిగన్ 80

తే॥ ధౌతపరిధానయగుచు నత్తలిరుబోడి । పదపడిపితామహులఁజూచి పలికె నిట్లు
లబ్జసంభవులార మహాత్ములార । పుత్రినిమ్మన్నగుచు నప్పురుషులనిరి 81

కం॥ శుకవాణి నీదుతలవెం ట్రుక నొకగండశిలఁగట్టి డోలికపలె నో
పికఁ జేసియూఁపెదేనియు । సుకుమారుఁ సుఖూరుఁగొనుము సొలయఁగ నేలా 82

ఆ॥ అనిననట్లకాకయనుచు శీలాంబిక । నిజశిరోజమొకటి నెరియజీరి
శకలమొకట గండశైలంబుబంధించి । లాలిసూపె నుయ్యాలయూనుఁబోలె 83

కం॥ ఊపినశతధృతులిట్లని । రోపల్లవపాణి నీపయోధరములఁ బా
ల్జేపుచుఁదద్ధారలు పసి పాపని పైఁబారఁజేసి పరువిడికొనుమా 84

కం॥ అనవిని శీలాంబికతన । మనమునఁగనకాద్రిచెన్నమాధవునిఁ బ్రియం
బునఁదలపఁ గడలియుప్పొం । గినచాడ్పున దుగ్ధనదులు గ్రేవలఁ బారెన్ 85

చం॥ అమరతరంగిణీమణి నిజానుజ భోగవతింగనుంగొనం
హిమగిరిశృంగసంగతి వహించుటమాని రసాతలంబునన్
భ్రమగొనెనోయన న్వెడలి పారెఁదలోదరిచన్నుబాలు నే
త్రములకు వేడ్కసేయుచు ముదంబునఁదత్సభికుల్నుతింపగన్ 86

సీ॥ పుట్టినిల్లు పాతాళమున కేగవచ్చెనోయని మహాలక్ష్మి విహ్వలతనొందఁ
గల్పభూజంబు లెక్కడ మొల్చునోయని దివిజేశ్వరుండు నద్దెసలు వెదుకఁ
దలిదీవియేలకో దృష్టిగోచరము గాదని వార్ధిశయనుఁడు డోర్పననుజూడ
నిఁకదప్పిదీరు నాకేల శంభుని వేడనని యుపమన్యుఁ డాహ్లాదమొంద
నింకనిటఁబుట్టుకాకోలమెట్లుమింగ । ననుచునట హాటకేశ్వరుం డగడునొందఁ
గడలవెలుగొందు మిసిమిమీగడల లెరలఁ । బాలవెల్లననొప్పె నప్పాలవెల్లి 87

వ॥ ఇట్లు ప్రవహించిన 88

కం॥ శీలాస్తన్యోదధిపైఁ । దేలుచునబ్బాలకుండు తెరలక నానా
నాళీకాసనులకు దే । వాళికినోలంచు నోలలాడుచునుండెన్ 98

ఆ॥ అట్టిబాలకునకునాశతానందులు । పురుడులేదటంచుపురుడొనర్చి
రెలమిఁబేరుపెట్టి రెల్లసుపర్వులు । బ్రహ్మనాయుఁడనుచుఁ బ్రకటభంగి 90

శా॥ పుణ్యాహంబొనరించి నామమిడి సంపూర్ణప్రభావంబు ష
డ్గుణ్యప్రాభవమంత్రశక్తి సకలక్షోణీశ్వరప్రార్థ్యమై
పుణ్యాంబుల్ గృపజేసి క్షాలనయునాంభోజాక్షువాణీశదా
క్షిణ్యాంబొప్పఁగఁజేసియిచ్చిరితగన్ శీలాంబకున్ బుత్రినిన్ 91

కం॥ పుత్రికునిచ్చినదయ జన యిత్రినిజస్తన్యమొసగి పెంచిశయమునన్
గాత్రమునివురుచు నిజపు । త్ర్యాతోత్సుకయైయునఁ బలికి రజులనుకంపన్ 92

ఉ॥ కోమలినీమనోరథముఁ గోరుమొసంగెదమంచు భారతీ
కాములుబల్కఁ దచ్చరణకంజయుగంబులకాత్మమ్రొక్కి నా
కేమియునొల్ల మీరెరుఁగరే పసిబాలునకాటలాడఁగా
హేమమయంపుబొంగరమహీనతనిచ్చినఁ బోయివచ్చెదన్ 93

వ॥ అనియడిగిన 94

ఆ॥ బాలునకునుపగినబంగరుబొంగరం । బిదియుకానిలేదుసదమలాంగి
సూనునెత్తికొనుచు దీనిమోవఁగనొక్క । రోపగధిపభారమొందుకతన 95

కం॥ నవకోటిబ్రహ్మలలో । నవలావణ్యంబు నూతనవిరూపాక్షో
ద్భవశక్తిగలుగునతనికి । ధ్రువమని రొక్కరునిజూపి తోయజముఖితోన్ 96

ఆ॥ ఇతఁడుమోచిదెచ్చి యిరవైనచోటనీ । బొంగరమ్మునుంచుఁబూవుబోడి
పోయిరమ్మటంచుఁబొలుపొందదీవింపఁ । గాంతమర్త్యఘునకుఁగదలిపోయె 97

కం॥ రతనపుబొంగరమొకతరి । జతనంబునమోచితేరశతధృతికి బిలో
న్నతపాషాణంబొత్తినఁగృతకిణమై మోమొకింత కెంపైతోచెన్ 98

కం॥ ఎదఁగొమరునదమికొని ప । య్యెదకొంగొక్కింతగప్పి హేలావతి పెం
పుదలిర్ప మందగతి నిజ । సదనంబునకేగె వేడ్క శతధృతితోడన్ 99

కం॥ చనిఖట్వాంబుననిజసుతు । నునిచిననాబ్రహ్మతత్తలోదరితో ని
ట్లను మందయాన యీతె । చ్చినబొంగర మిచటఁబెట్టఁజెల్లదువినుమా 100

చ॥ ఇదిజమదగ్నిపుత్త్రక మహీనభరం బమరాళిదక్కఁగా
గడలుపజాలరేజనులు గాపురముండెడియింటనున్న మే
లొందవదు సిద్ధసంఘములునొప్పెడుచోటనిడంగమేలు నీ
యెదనిడుకొమ్మటంచువచియించిచనేఁ భుజగార్జునాద్రికిన్॥ 101

కం॥ చనినాగార్జునశైలం । బుననొకబిలమధ్యమునను బొంగరమిడి చ
య్యన జనముల్ దనరూపముఁ । గనుగొనకుండంగఁజనియెఁగమలాసనుఁడున్॥ 192

ఆ॥ సురలుపుష్పవృష్టిగురిసిరి దేవదుం । దుభులుమ్రోసెఁ దెలివిదోఁచెదిశల
నాడిరప్సరోలతాంగులు గంధర్వ । పతులు సుస్వరములఁబాడిరపుడు॥ 103

కం॥ ధారుణిబ్రహ్మనాయుఁడ । వారితగతి దినదినప్రవర్ధితతనుఁడై
కైరవహితుని తెరంగున । సూరిచకోరికలఁబెంచె శుద్ధాత్ముండై॥ 104

ఉ॥ పుట్టఁగఁదోడనేసిరులుబుట్టె మహోన్నతశౌర్యసంపదల్
బుట్టె నుదారతత్త్వపరిపూర్ణలసత్కరుణాప్రభావముల్
పుట్టకమున్నెపుట్టె బుధపోషణధర్మములంతకంతకున్
బుట్టె విరోధిశిక్షణము బుట్టెనుభూరియశస్సమృద్ధులున్ 105

తే॥ ఉర్వశీలాంబ బ్రహ్మనాయునకునను జు । లైన పేర్నీఁడు సూర్నీఁ డనంతరంబు
మల్లినీఁడన నూత్నమన్మథులఁగాంచె । జలధివీచి మహీజపంచకముబోలె 106

వ॥ ఇట్లుశీలాంబికాగర్భపయఃపారావారంబున దొడ్డనాయుండను మంధానవ
సుంధరాధరసంక్రాంతంబునఁ బెద్దనాయుండును బ్రహ్మనాయుండును పేర్నీఁడును
సూర్నీఁడును మల్లినీడును ననంబంచరత్నంబులుగ్రమక్రమంబునంబుట్టిదినదినప్రవర్ధమా
నులై పెరుగుచున్నంత. 107

తే॥ గండుకన్నమ పేర్నీఁ డఖండయశులు । వారితోఁబుట్టువైతమవారిజాక్షి
నిచ్చి రాబ్రహ్మనాయున కిచ్చమెచ్చి । యతఁడు హరి లచ్చినేలినగతి వరించె

కం॥ గౌరమ పేర్నినికిఁ దుల । సీరమసూర్నినికిచ్చి చేసిరిమాచాం
బారాజముఖిని మోదం । బారగమల్లినికిచ్చి రతివిభవమునన్ 109

కం॥ కొడుకులుకోడండ్రును దన । కడకువతోఁబనులుసేయ ననయముభూమీ
శుడుఁ పౌరులు సభికులు దన । నడవడిఁగొనియాడ దొడ్డనాయుండొప్పెన్ 110

వ॥ తదనంతరంబ

సీ॥ కైవల్య జాబాలి కాలాగ్నిరుద్ర గర్భోపనిషద్వేదులొక్కవంకఁ
బారమేశ్వరదప్యకారణవాతూల యోగాగమజ్ఞానులొక్కచోట
బీజవర్ణోద్ధారభైరవబోధాసనవ్యూహానుసంధానులొక్కమూల
శంఖపారాశర్యశాతాతపప్రముఖోర్వరుశాస్త్రజ్ఞానులొక్క కేవఁ
పాశుపతసౌరకాపాలపాంచరాత్ర । శాక్తవైనాయకాది దర్శనులునొక్క
కడను సిద్ధాంతపూర్వపక్షములు సేయ । నలుగుభూవల్లభుండు వారలకు మ్రొక్కి

చ॥ కరములు మోడ్చి వారలయఖండతరోక్తులకిచ్చ మెచ్చి యో
పరమకృపాళులార పరిపాటివినుం డొకసంశయంబు సు
స్థిరముగ నామనంబునఁ గృశింపఁగఁ జేయుచునుండు మీర లీ
శ్వరసములౌటఁ దెల్పెద సవర్ణముగా వివరించి చెప్పుడీ 113

శా॥ పూజ్యాచారులు ధర్మశాస్త్రనిపుణుల్ భూతేశతత్త్వార్థసా
మ్రాజ్యాధారులు మీ రెరుంగనికళార్థంబుల్ మహిన్ లేవు యీ
రాజ్యంబేలినఁ బాతకుండగు యథార్థంబౌగ మోక్తంబుగా
రాజ్యాంతే నరకం వ్రజేత్ తనఁగ సద్గ్రంథార్థమో కాదొకో 114

తే॥ నాకు నేడవతాత రెండవవిధాత । యంగమునఁ దేజమునను సహస్రకరుఁడు
నిర్జితదశాననుండు పూర్వార్జునుండు । నిరయమెంచక జమదగ్ని శిరము ద్రుంచె 115

ఉ॥ వానికులంబునన్ గలుగువారల నేకధరామరాంగనా
ధేనుశిశుప్రముఖ్యులవధించి గణించిరి పాతకంబు లిం
కేనన నెంతవాఁడ ధరణీశుల కెక్కడి పుణ్యకర్మముల్
కానక సేయుపాపము లగాధము లేమని విన్నవింపుదున్ 136

కం॥ ఈపాపకర్మములు । జెడనోపరమార్థజ్ఞులార యోపికతో నం
జేపట్టి శాంతికర్మని । రూపింపుడు దుష్టుఁడని నిరోధింపకుడీ 117

చ॥ అనవిని భూసురోత్తము లహోపరమేశ్వర యిట్టిపాపక
ర్మున కొకశాంతియే విగతరోషుఁడవై స్వజనంబు లెల్లఁ దో
డనఁ జను దేర రాజసముడంచి యరుష్కరభూజబీజసం
జనితర సార్ద్రవస్త్రము లసహ్యత లేక ధరించి వేడుకన్ 118

ఉ॥ దక్షిణతీర్థయాత్రలు ముదంబున నభ్రతరంగిణీజల
ప్రోక్షితదేహులై చని యయోధ్య యవంతి మహాశ్మశానముల్

రామకృ—(శిరసాగ్రహించితిమి అని నిష్క్రమింతురు)

నం—(చాలదూరముబోవువరకునుజూచి) ఆర్యురాలా కుమారుఁడుకనుచూపుమేరదాటిపోయిరి యింక నీమేనునిలుపఁజాల (అని మూర్ఛిల్లును)

యశో—ఆర్యా యూరడిల్లు మూరడిల్లుము. ఇది శోకించదగినసమయముకాదు. ఇట్లు చేయుట ప్రవాసులకమంగళకరముకదా? కావునఁ బిల్లవాండ్రకు క్షేమకరముగానాశీర్వదించుము. ఇలవేలుపులఁగొలువుము బ్రాహ్మణులఁబూజింపుము సువాసినులకువాయినంబులిప్పించుము లెమ్ము వేవేగనింటికిఁబోదము. (అని నందుని లేపినిలువఁబెట్టును)

నం—ఉ॥ సారసనేత్రి యామథురచక్కటికేగియుఁ రామకృష్ణు లా
రార మదీయమానసమునందవసించుచునుండిరిప్పుడున్
జేరువ గంతులేయుచునుఁజీటికిమాటికిఁ గానవచ్చెదర్
వేరెనురేమియో నను మతివిభ్రమ మేర్పడు చున్నదేమొకా 21

మత్తకోకిల

మర్మభేదమొనర్చెఁ జిత్తముఁ బ్రుగ్గఁజేసెను ధైర్యపుం
వర్మమెయ్యనఁజించివేసెను వాంఛయుత్తదిజేసె నా
కర్మమేమొకొ దృష్టికడ్డముగానువచ్చెనుమాటికిన్
ధర్మచేలునిబాలలీలలు భామ జ్ఞప్తికివచ్చుచున్ 22

యశో—నాథా! యతిఘోరమగునీగొల్లపల్లె చోరవీలుగాకయున్నదికదా!

కం॥ నారీమణులేడుచుచు । న్నారరచుటలుడిగియుండెనక్కటపక్షుల్
పూరిన్ మూర్కొనవావులు । పేఁగుమఁగన్పడదు గాలివీచుటయొచటన్ 23

కం॥ భృంగంబులుమకరందం । బుంగ్రోలవు దెసలుజీవములువదలినచా
యంగనపడుశూన్యములై । యంగీకృతమాతులాజ్ఞుఁడగు హరిలేమిన్ 24

కాన నిప్పుడుపిల్లలప్రవాసగమనముచేఁగలిగినదుఃఖముననవశులమైయున్న మనకుమన ధైర్యముఁదెచ్చుకొని వ్రజవాసులగుజనుల నూరార్చవలె (అని నిష్క్రమింతురు) రామకృష్ణులు ప్రవేశింతురు)

రా—(తూర్పుజూచి) ఏమీ! సత్యభానుసుదయము కానేర్చినదో యీదేవుని ధ్యా
నించెద-(అని యంజలిఁబట్టి)

కం॥ దివసశ్రీలలనకు జయ । మవు వేళ నొసంగినట్టి హారతియనఁగన్
దివి నంకురితాంశుండౌ । రవికి జపాపుష్పమంజులచ్ఛవికి జోహార్ 25

కృ—అయ్యా గగనపథపాంథుండగు నీవాసరమణి యతిదూరమునవదలిన వాఁడయ్యు న
దయగిరివిరహము భరింపలేనివానిభంగి మందరరథారోహణసుఖం బనుభవించు
చున్నవాఁడు-అది యుత్ప్రేక్షించెద

ఆ॥ మధురమైన తేంట్లమంగళగీతితోఁ । బైని నుండి తీసి పాఱఁబోయఁ
బడిన యెర్రనీళ్ళఁ బరికిలంబోలెనోవఁ । దిన్నఁగాను బోవుచున్నవాఁడు 26

రా—నే నిట్లుత్ప్రేక్షింతును

మ॥ నిశియెల్లన్ దమి వారుణీసతియొద్దన్ నిద్రించి తన్ జేరినన్
బహువాపాప్మనితన్నఁబ్రోచియలుకన్ బాదస్థలాక్షారసం
బు శరీరంబునకంటియొగ్రనయి యాపూర్వాద్రి గేహంబునుం
డి శివధ్యానముతోటి వెల్పలికిఁ బెంచేయుంచినన్ మెల్లఁగన్ 27

అట్లుకాదేని

ఆ॥ నభముకల్వమందు న్యస్తంబులై నట్టి । తారలనెడి పారదంపుఘుటిక
లన్ని యొక్కటిగను నై చంద్రుఁడను భ్రాంతి । గలుగఁజేసె జనులకనులకిపుడు

తే॥ మరియును నీచుక్కలసురసహ్రాత్ర అనుజ । పండఁబడి తెల్లవార్లు దీపములపోగను
శుద్ధరసమయుదితోయగా సమర్త్యబింబ । మిపుడు కాలమున కళింపమంగలిగి 29

(అంతటంగలయఁజూచి హర్షముతో) ఓహో హో! యేమియిదిభూమి సూర్య
కిరణప్రసరణము చేత ప్రగిలినవచ్చని వచ్చిక యొత్తెడంగలిగి విరాజిల్లుచున్నయది

తే॥ అనుజ యీరుద్రపుఁబుగులటట్లు గడ్డి । పారకలను వ్యాప్తములగుసూర్యకిరణవితతి
పరఁగెఁ దరుశాఖాబింబంబులైపెరుగను । నలువ సపరాధమతనికి నవ్వి విధురక
తంపుకోరడులవేసిన కెంపులట్లు 30

అ—(నలుదెసలుపరికించి కౌతుకముతో) స్వామీ శ్రీకృష్ణ! యిక్కడఁజూడుడు

ఉత్సాహవృత్తము

నజలజలదనీలునిన్ను సరిగఁగని మయూరముల్
కుజనదూర పురులువిప్పి కులికి కెలెత్తి యాడెఁగా
విజితసుధము గాను గేకవెట్టుచున్ ముదంబునన్
స్వజనమనుచుఁబింఛచూడు సరవినిన్నుడగ్గరన్ 31

సుదామ—ఆయయ్యన్నంతుఁడా! యిటుకై యుంకోకవి శోకము

ఆ॥ పాలుపిదుకఁ గట్టిపడవేయఁబడుచును । బొదుగులందు మూతులదిమిపట్టి
క్రేపు లెందుఁ జనుటకెడమీకయున్నను । నావు లరికివచ్చె నభిముఖముగ 32

కృష్ణు—ఎవరికభిముఖముగా

సుదా—ఎవరుందురు

ఆ॥ చెవులురిక్కబెట్టి చెలఁగనార్తధ్వనుల్ । దేవ యాననములు లేవనెత్తి
యొడలిమీదియాశ యొకయింతయును లేక । కండ్లనీళ్లతోడఁ గదిసెమిమ్మ 33

రా—(అంతటనుజూచి హర్షముతో) అబ్బాయీ! యిటుజూడుము

తే॥ మిక్కిలిసమీపమిందుఁ దుమ్మెదలుచేయు । బల్మనోహరమైనశబ్దంబుగలిగి
నీటిప్రబ్బలిచెట్లొక్కకోటిసంఖ్య । దేజరిలె యమునానదీతీరమందు 34

ఇవ్వి

తే॥ మేలుశాఖాకరంబులఁ బూలుపండ్లు । నంచుకొని కడుమేసెల్లవంచికొనుచు
మంచియతిథులమైవచ్చుమనలఁ గుశల । మడుగుచుం బిల్చుచుండినయట్టులుండె

(ఇంచుకనడచి చాలసేపుపారిఁచిచూచి) తమ్ముడూ! చూడసొంపగుమరియొ
కయావిశేషముఁ జూసనపెట్టి చూపెదను.

కం॥ కడునిర్బంధము జేయం । బడియును బైకెగురుచున్న బంభరములచం
దడిమిక్కిలికలుగుచు ని । క్కడఁ బంకజకోశములు ప్రకాశముగాంచెన్

కం॥ కాయముకదలకయుండ । న్వాయునిరోధంబొనర్చి నాదబ్రహ్మం
బేయెడనుననుభవించెడి । యా యోగీశ్వరులఁ బోల్పనగుపిటి కపో 47

కృ—(యమునానదినిలెస్సవిలోకించి మన్మథోన్మాదముతో) సఖా సుదామా

ఉత్సాహవృత్తము॥ చేపకనులు పద్మముఖము చెలఁగుచక్రకుచములున్
బూపపొంచితీఁగెకురులు పొసఁగుహంసయానముల్
బ్రాపుజేరుతేంట్లగుంపుపలుకులుంగలట్టి యీ
ద్వీపవతినిదగిలియుమదిఁ దెచ్చెఁబ్రియసుజ్ఞప్తికిన్ 38
(తీరమందలితోటలంజూచి సవిలాసముగా)

కం॥ కడుమధురముగా నీవి । న్బడునదికోకిలరవంబొ పట్టణకాంతల్
తొడిగినయందెలచప్పుడొ । విడఁదీయుమసందియంబు వేగమనాకున్ 39

కం॥ నూతనగుచ్ఛస్తనయై । యీతట్టుననున్న దీని నెరుగఁగఁ జెపుమా
యాతతలయకిసలయయై । చేతఃప్రీతింబొనర్చుస్త్రీయో లతయో

సుదా—ఇటు నిటు లైనులుదీర్చియున్న చీకటిమ్రాకులంబొడగాంచి మనస్సునువినో
దపెట్టు డాకసారిబాబుగారు

కృ—(వనమంతయుంజూచి) మిత్రమా

ఉ॥ పారిజవాసనల్ గలిగివర్తిలుచల్లనిగాలివీవ గ
న్నేరులమీదవ్రాలి కడునేర్పునఁదుమ్మెదలాడ నేలతా
ళ్యారకభూమిఁబొడ్చుకొనియుద్భవమందఁగఁ జింత హెచ్చెఁబో
మారవికారకారణముమాకగు నీవనరాజమక్కటా 41

సు—(స్వ) ఈయనకువిరహతాపమధికమైనది కావున రహస్యభాషణములచేఁ బ్రొద్దు
పుత్తును (ప్ర) అబ్బాయీ! నీవుచుర్రుమనఁ బ్రొద్దునెత్తిమీదికివచ్చినది-అం
దుకీ యెండవేడిమితగ్గెడివరకు విజనస్థలమందు లేతపొంచితీగెచుట్టుకొని చల్ల
గానున్నయీబండమీదఁగూర్చుందము

కృ— ఈయాలోచనమంచిదే-ముందరికివచ్చి యచ్చటికిదారిఁజూపి యుక్రిందుగా

రితో నామాటగానీవిట్లుఁ మనవి జేయుము-కాలాతిక్రమము గాకుండ మాధ్యాహ్నికముఁ జేసికొనుడు ఏవిఘ్నముగల్గకుండుటకై తీరసమీపమునఁ దగినస్థలమేర్పాటుజేసియుంచినాను బలదేవుఁడుగారును దేవపూజకుఁ గానలసిన నువ్వులు పువ్వులు దర్భలు మొదలగునవి తెచ్చియిచ్చుచు మిమ్ము నుపచరించును. అందాక నేనును సుహృద్వియోగముచే స్వస్థతదప్పియున్న మనస్సును మిత్రుడగు సుదామతోఁగూడి స్వజనకథాలాపములచే వినోదపెట్టుచుందును. అని

[illegible]

సు — చిరంజీవులయానతిచొప్పునఁబ్రవర్తింతును (అని యట్లు చేయును)

(తర్వాతఁ గృష్ణుఁడును సుదామయును మరలఁ బ్రవేశింతురు.)

కృ — సఖుఁడా!

ఆ॥ ప్రతిముహూర్తమందుఁ బరితపించుచునుంటి। బంధుజనుల సఖులఁ బాసియునికిఁ
దలచుకుంద్రొ లేదొ తద్బంధుసఖులునన్ । బ్రమదమునవసించుపట్ల నేని 42

సు — కుమారా! నిన్నే కొలుచుచు నీవే జీవనాధారముగా నమ్మియున్న వీరిపయమయికూడ నెందుకిట్లు భావించెదవు, జాత్యభిమానముగలవారలయినవ్వా రేలతలచుకొనరు

కృ — ఏలనిది

సు తే॥ బాలకులు ముసలివాండ్రు స్త్రీల్ పసులు పక్షులది తరువులు గోపులస్థాఖిలంబు
త్వద్వియోగాగ్నిలోపలఁ దగినవిధుల। వండఁబడుచుండె భగభగమండఁజేసి

వెయ్యేల

సీ॥ తస్కరుల్బడి తానుదాచుకున్నధనంబు నిన్న నేఁడే దోఁచుకున్నరీతిఁ
జంద్రుఁడు సూర్యుఁడ స్తంగతులై వెల్గుబాత్తిగాలేకుండఁబోయినట్టు
లతిఘోరముగదిక్కు లాక్రమించుచువచ్చు బలుకారుచిచ్చులోఁ బడ్డకరణిఁ
బ్రకృతమేర్పడినట్టి భవదీయవిరహాంబువల్లఁ దాఁగడుదురపిల్లుచాయఁ
బ్రాణములుపోయియున్నట్టివా[illegible]మాడ్కిఁ। జిమ్మచీకటిలోఁ బ్రవేశించినక్రియఁ
గొనకుఁ దల్లక్రిందులౌను గోపులపవస్థ। వదలి మీ రిందువేంచేసినదియె మొదలు

విలాసవతి—(అపటీక్షేపముగాఁ బ్రవేశించి వేగిరపాటుతో) భగవంతా త్రిజగద్భాగ్యమా

కం॥ మరయొకరి బ్రాపుఁగోరక । సెరిమాన ప్రాణములకు నిన్నధికారిన్
జరిపిన మా రాధమ్మను । విరహాగ్ని జ్వాలలందు వేయుట తగవే 45

కృ— (తొందరపాటుతోఁ దిరిగి (స్వ) ఓహో! రాధాసహచరియగు నీ విలాసవతి మనసు స్వాధీనములో లేనిదానివలెఁ బ్రియురాలికిఁ గలిగిన యేదో యనిష్టము నందెలుపవచ్చుచున్నట్లున్నది. దాని యాథార్థ్యము నడిగి తెలుసుకుందము (ప్ర) విలాసవతీ! నాజీవనాధారమైన రాధామణి యవస్థ యేరీతి నున్నది.

వి— సీ॥ తగ నీళ్ళ వడిసెడి తామరాకులు దెచ్చి కరము దేహంబంతఁ గప్పినాము
పాముల న్మరపించు తామరతూండులం బట్టి కాయము చుట్టు చుట్టినాము
ఘుమఘుమవాసనల్ గొలుపుచుండెడి పూల సెజ్జపైఁ బవళింపఁ జేసినాము
చెట్లనిప్పుడి గుర్చు చిగురుటాకులు దెంపి పైనఁ గ్రిందను లెస్సఁ బరచినాము
అగరుగంధంబు మేనెల్ల నలదినాము । సకలశైత్యోపచారముల్ సలినాము
ఇన్నియును జేసినాము మరేమొ కాని । సద్దుపా టెరుగదు రాధ బహుళబాధ 46

ఇదియునుంగాక

తే॥ చంద్రుఁడుదయించఁ గాఁగఁ గల్గు బాపుఁగూడ । ననసు భీభత్సమన దీనికన్యమగునె
యీవళ మియింపఁ జేయనా సెటులనైన । నంగజజ్వర దేహదాహంబు ప్రియుస.7

కృ— (సుదామునుగూర్చి) మిత్రుఁడా! విలాసవతి యేమొయనుచున్నది

సు— ఆయుష్మంతుఁడా? పలుమారులీ మెస్వభావము సుస్థిరింగఁ యుండియుఁ జెప్పచున్న మాటలేల నమ్మవు

విలాస— నే సెప్పటికి నబద్ధములు చెప్పను. ఇంటినుండి మీరు పయనమై యిటు వచ్చుచుండఁగా

సీ॥ అబ్జాక్షి గరియించు నా పుష్పమాలిక పాముమాదిరిగా నుబరిణమించెఁ
జానదాల్చు సుగంధచంపకపుష్పముల్ గ్ఝుళిపించె మెరుపుల చందమునను

మంచిగంధపుచెట్లమసలుసర్పపుబుసల్ గాఁదోఁచేజల్లని గాలిచెలికి
మన్మథజ్వరమతిమాత్రమైకనుపట్టెనింతికిరానురా నేమిచెప్పుదు
తాళపుందెబ్బరహి మేనఁగాకుచందు । కిరణములసుల్కు కాంతయుత్తరియస్థఁ
గనులఁగనుగొన్న నెవనికిఁగలుగకుండు । నపరిమితమైనదయహృదయమునఁగృష్ణ

కృ— ఈమాటనిజము-మేమునమకున్నదె

తే॥ నేనులేకున్నతర్వాత నిముసమైనఁ బ్రాణముల నాకృశాంగికాపాడలేదు
చందమామయెలేకున్నఁజలలునందు వెన్నెలలుకాయుటుండునాయెన్నఁడేని 49

(సుదామనుగూర్చి-నిట్టూర్పుతో) నేనుబయలువెడలివచ్చునప్పుడుకూడఁబ్రయాణపుతొందరనుండి ప్రేయసికిబాగుగాఁజెప్పిరానైతినని నాహృదయముపరితపించుచున్నది,

ఉత్సా॥ ఆలకించి నేనుమధురకేరుగుచునుంటివనుచు నా
బాల యేమొనుడువనను స్వపార్శ్వమునకుఁజీరియుఁగ
రాలఁగండ్లనుండినీటిరవలుమాటిమాటి క
న్నీలభీతిఁదుడుచుకొనుచుశీఘ్రమువలనేగఁగా 50

మరియును

తే॥ పెద్దవాండ్రుండెడరటన్నభీతిచేత । జూచుచొకకంటనిరుగడల్ సొగసుమిగుల
నిండనీర్నిండియున్నట్టిరెండవకను । నంపెనఁగ సొగనంపిరమ్మనుచునకట 51

సు॥ మత్త॥ ఇటులఁజేయుదు నట్లుచేయుదు నేమొచేయుదుఁజేయుదం
చిటులయోజనఁజేసిచేసి మరింతచింతలకగ్గమై
యటులదూరముబోయినఁగ దమయందెచిత్తమునిల్పి మే
ల్పటమునందలిబొమ్మలాగునబాలికామణియుండెఁగా 52

కృ— (కండ్లుమూసికొని చాలసేపుధ్యానముఁజేసి విరహముతో)

ఆ॥ నిక్కపొడుచుకొనుచుఁజక్కనిరోమముల్ । బరగుభుజయుగమునవొరుకబట్టి
పొద్దుపొడుపుమొదలుపొగలెడికాంత న । న్నెపుడుబిగ్గఁగౌగలింపఁగలదొ 53

(పెద్దగానిశ్వాసముదీసి) ఆహాపాపిష్టదైవమా యెంతమోసముఁజేసితివి

చం॥ సరసపుటాటలన్ గలుగుసాంద్రపుటల్కలనుబైలుదేరు త
త్పరిచితిపీనమైననునుపల్కులచాతురి యామ్రగాక్షిత
త్స్మరజయసూచకంబులగుసొలసదృక్కులు మేరలేని త
త్పరిలసదోష్ఠమాధురియు బాగుగఁజూతునొలేదొ క్రమ్మరన్ 54

సు——పాపముశాంతించుగాక-ఏలనీవిచారము. దేవరవారికోర్కె త్వరలో నెసిద్ధించునుగదా.

కృ---కటకటా!

తే॥గీ॥ మద్వియోగవ్యథాకులమతిని రాధ । బాధపడఁజూచుచుండుట బాగుగాదు
మామగారిధనుర్యాగమందిరంబు । వేగజేరకయుంటకున్ వీలులేదు 55

ఇందుకేమిచేతును

సు——(చిరము విచారించి) నాయనా! యుభయులను సమాధానపెట్టఁదగు

కృ——(ఆదరముతో) ఎటువలె

సు——అయితేఁజెప్పెదసావధానుఁడవగుము - ఉన్నదిగదా దగ్గరలో బృందావనము - దీని మూలమున యమునాతీరస్థులెట్టివిఘ్నములున్ లేకవర్తిల్లుచుందురు - కలికాల దోషములు దీనిపంచకుఁజేర వెరచుచుండును-బహువిధములగుమహాదుఃఖము లఁబోగొట్టుటకిది పెట్టినపేరు. సకలసుగుణములును దీనియందకలవు-ఇదిసకల భూభాగమునకును భూషణప్రాయమైనమహదైశ్వర్యము కలిగియుండునది. యదిగోచూడుము. మగతుమ్మెద లించుక వికసించి కంటికింపైయుండిన యనేకపద్మములనుండి విశేషముగా స్రవించెడిమకరందపువాసనతో నిండిన పుష్పాడి కుప్పలుకుప్పలై కండ్లలోరాల నంధీభూతములై పూలగుత్తిగింజతీవెలంగదలించుచు గుంపులుగూడియున్నయవి-ఆడుతుమ్మెదలును నానాజాతిపుష్పంబులంగలతీయనితేనెలంగ్రోలి మదించినవై దిగంతరముల మధురధ్వనులుజేయుచున్నయవి-కోయిలలు చల్లగాలికింగదలు మామిడిగున్నలపై నృత్యముసేయుచుఁ గలకలారవంబులతోఁ గొనకొమ్మలం జీకాకుపరచుచున్నయవి. మయూరంబు లతిచపలస్వభావలై చేతాళముఁవాయించెడు గొల్లపిల్లలకంకణములయందుండుకనకకింకిణీ రవములనుండియు మణినూపురరవములనుండియు వేణువీణారవా

సుగతమృదుమృదంగరవములనుండియు సంతోషముహెచ్చుపెరిగి యకాండ
తాండవంబొనరించుచు భూమండలం బలంకరించుచున్నయవి-భూభాగము చం
ద్రకిరణచారుక్షీరధారలచేఁదెల్లనై విరాజిల్లుచున్నయది మదనవేదనమునవొడ
లెఱుంగకయున్న సురనరఖగమృగప్రముఖ జీవజాతంబు లుపరమితరతిక్రియాక
లాపములై వర్తిల్లుచున్నయవి.

కృ— (స్మృతినభినయించి) ఓయీ! బాగుగాజ్ఞాపకముజేసితివి. ఈబృందావనము
పూర్వము మేముపరిశీలించినదే-యియ్యది

సీ॥ వాచాలతావ్యాప్తవరశుకపికబర్హి కోలాహలంబులఁగూడినదియు
గాలి కుయ్యాలలూగుఘనలతల్ చిగురులు లావణ్యమున నోలలాడునదియుఁ
బ్రసవమ్మకరందపానాతిమత్తయై వాసంతికాలక్ష్మి వరలునదియు
బలుమారు మదమెక్కిపరుగెత్తు మన్మనఃకరి కాలిసంకెలై కట్టునదియు

మరియును.

తే॥ అనఘయోగీంద్రసుమనస్సులట్టులెప్డు । డెసయుఁజిత్రపుసుమనస్సులెన్నొయిచట।
యోగమార్గోపాణముఁజేసియున్నయట్టి । నిగమములవలెనగమముల్ సొగడుఁ బెక్కు॥

సు— అవును గావునఁ బూర్ణిమాచంద్ర కిరణములు దిఙ్మండలముల వ్యాపించియున్న
యీసమయమున యమునాతీరమునఁ జుట్టును వెదురుచెట్లుకర వేయబడిన మర్రి
క్రిందియరుగుపైఁకూర్చుండి నూతనాభిసారికానవహ్రసమును మెల్లమెల్లఁగ నధ
రసుధాపూరిత మధురమురళీగానముతో నాహ్వానముఁజేసి హాయలుమీరవా
రిచేఁదొందరతొందరగాఁగౌకలించుకొనఁబడి విరహతాపమనుభవించెడి గోపిక
లనెల్లనూరార్చుచు నతివితతబాధయగు రాధనుగూడ నారాధించుడు-వీరితో
నీవిధంబున నాటలధోరణింగలిగినమహానందమున మేనులుమరచి తొలగినభూష
ణాంబరాదులసవరించుకొనుటమానియు యుక్తాయుక్తవిచారశూన్యతంగాంచి
యు స్వీయపరకీయభేదజ్ఞానాభావమునగౌరవాదరణంబులవీడియు రాసక్రీడా
మహోత్సవముఁ ముగించిసకలసుందరీసమాజముఁ వెనుకకుఁబంపించితెల్లవారు
జామున మథురాపురీప్రయాణముం జేయుదము.

కృ— మంచిగానాలోచించితివి కావునరాధకుశుశ్రూషఁజేయ దీనినివెళ్ళిపొమ్మనుము

ఈచీటిందీసుకొనిపోయి యామెకిమ్మనికూడఁజెప్పుము, (అని సుదామచేతికి
చ్చును.)

సు— (గ్రహించిచదువును.)

చ॥ సతతమునీదుసంస్మరణసల్పెడునాదుమదిన్ సుమాస్త్రుఁడో
యతివరొపంచబాణములనంతమునొందఁగఁజేయనెంచి ప్ర
స్తుతమదయాత్ముఁడయ్యెనిటుతొందరసేయకయుంటజూడఁగా
నతివిపరీతమౌననుచునాత్మనుసంశయమందికాదగున్ 57

సు— విలాసవతీ

కం॥ మీయుపచారములిఁకఁజా । లీయవి సంతాపకరములేయగు నరయన్
బాయనివిలాసములతో । నాయమతాపంబు నీయ నణచును ద్వారలోన్ 58
వంశీవటవిహారభూమియందు రాసక్రీడలుజరుగును గాన మురళీగానమువినఁబడి
నతోడనే యాస్థలమునకురమ్మని యామె చెవిలో మెల్లగఁ జెప్పుము.

కృ— కాదేనిగోకులవాసులనందరిని రమ్మనుము ప్రయాణికులస్నేహితులు మొదటిమ
కామువరకు వెంటఁబోవుట యుచితముకూడ

విలా— దేవరయాజ్ఞాప్రకారము జేసెద (అని వెడలిపోవును)

కృ— మిత్రమా ! అక్రూరునిదగ్గరకుఁబోయి విన్నవించుము

సు— (అక్రూరునిడగ్గరి) అయ్యా యెండతైక్ష్ణ్య మెక్కువగానున్నది. కావున నిచ
టికి కనతిదూరంబుననుండు బృందావనంబున నీపూటనివసించి రేపకడ మధురా
నగరముం బ్రవేశింతము.

తే॥ గీ॥ మొదటిమజిలీ సమీపమందొదవు నేని । నా ప్రయాణికునకుసౌఖ్యమబ్బుచుండు
నన్నపానాదులేరీతినమరు మొదట । నదియెరీతిని సర్వత్ర యమరుచుండు 59

అని వృద్ధోక్తికూడనున్నయది బృందావనమును బాగుగానవలోకించుటకై యీ
రాత్రి యిచటనివసించఁ దలపుజనించుచున్నయది. కావున మీరుముందుగాఁ

బోయి రాజుగారికి మారాకయొసగించుచు లేనిచో రామకృష్ణులరాకకై నిరీక్షిం
చుచుండెడి యాతడు తొందరపడగలడు

అక్రూ—(సుదామోక్తమాలించి) శ్రీకృష్ణ నిష్టానుసారమునవర్తింతును.
(అని నిష్క్రమించును)

కృ—తూర్పుదెసఁజూచి-ఓహూ! సాయంకాలమగుచు నేయున్నది.

తే॥గీ॥ సరసిఁ బద్మకుముద చక్రచకోరముల్ । తగఁ బరస్పరంబు జగడమాడి
మొదటి వోడిపోయి మొగము లాయ్యనవంచె । రెండవవి బిరాన లేవనెత్తె

కం॥ పడమటిసంద్రంబునఁబడి । బుడబుడమునుగు రవికొరవిపొగయన సరవిన్
జెడుజీకటివ్యాప్తంబై । కడుగడబిడఁజేయసాగె గగనపథంబున్॥ 61

సు—అబ్బాయీ మీమాటనిశ్చయము.

తే॥గీ॥ కలువతీగెలమొత్తముల్ కొలనులోనఁ । గరము భృంగారవంబులుగలిగియొప్పెఁ
గడుపుతోనున్న ప్రాగ్దిక్కు కనును జంద్రు । శీఘ్రముగననిరహీ సోదిజెప్పకరణి

తే॥గీ॥ ప్రకృత మా ప్రాగ్దిగబలగర్భంబునుండి । వెల్వలికివచ్చి పడిమాయ వెలయుచున్న
చక్కనిహిమాంశుబింబమున్ ముక్కుటెత్తి । నాకుచుండెఁజకోరకల్ నాల్కకొనల

కృ—ఇది యింకొకయనర్థము

కం॥ మగలుప్రవాసంజేసిన । మగువల ప్రాణములు పయనమగు నెడనెదురౌ
సాగసగుపూర్ణఘటంబన । గగనమ్మునపై కెక్కె శీతకరుఁ డదె కనుమా 64

కం॥ కొలకులనీరొడఁబూసిన । కలువలపై భేరిమ్రోయుకరణిని భృంగం
బులునాదలు సేసెమిక్కిలి । వలరాజు ప్రయాణసమయవాద్యములనఁగన్ 65

ఇదియునుంగాక

కం॥ కులగిరులను మేకులకున్ ॥ బలిమిన్ గిరణంబుల నెడిపగ్గాలుబిగిం
చి లలితశశిమండలమను । బలుడేరావేసి మరుడు బాగుగనుంచున్ 66

కం॥ చీకటియను నేనుగుపై । భీకరముగ నెక్కివచ్చి పీడించెడుఁగా
పోకుల్ జేయగదగు యువ । లోకముహృదయముల నెల్ల లుప్తదయుండై 67

కావునరమ్ము వెన్నెలలకవకాశమీయని బృందావనమందలి చెట్లనీడనువసించి చంద్రకిరణపరితప్యమానమగు శరీరము రక్షించుకుందము.

సు—బాబూ! భవదిష్టానుసారమువర్తింతము.

(అని బృందావనప్రవేశము నటింతురు)

ఇది

శ్రీ జానపాటి పట్టాభిరామశాస్త్రిచే నాంధ్రీకృతంబగు
కంసవధమునఁ చతుర్థాంకము.

కంసవధము

పంచమాంకము

[అంతట సునందుడను గోపాలుడు ప్రవేశించును]

సునందుడు—ఘోషవృద్ధుడగు నందుడుగారిట్లు సెలవిచ్చిరి- ఎట్లంటె - అక్రూరాగమన గౌరవమునను గుణగణరవంబునుండి కలిగిన ప్రేమపురస్సరంబగు భీతిచే విమర్శించక రామకృష్ణులఁ బంపించిన నేను మందర సంగతియాలోచింపనైతినని చేతము మిగులఁ దపించుచున్నయది- ఏలనన

చం॥ వినయము వ్రీడయుం దయ వివేక మొకింతయు లేకయుంచు బల్
ఘనమగు వైరము౯ని పరికంపితశంకితచిత్తవృత్తితోఁ
గనుపడు తన్నృశంసుఁడగు కంసుఁడు చాలహితుండులాగుతాఁ
జనరిన కాని నాదుమది తద్దయు నాతని నమ్మకుండెఁగాఁ 1

అందున ననేక విధములగు కానుకలం గ్రైకొని దారాపుత్రాదుల వెంబడించుకొని తరలిన ఘోషవాసులతో నేనీతని జురభిప్రాయము రద్దు చేయుటకుఁ జిరంజీవులు బృందావనమున విహరించు నెపముతోఁ గొంతయాలస్యము జేసి మాతో పాటు రాజుగారిని దర్శించవలెనని కావున నటుపోయెద రామకృష్ణు లెక్కడ కనుపడుదురు (అని తిరిగి చూచి) ఓహోహో! వారి సహచరుఁడగు సుదాముం డిక్కడనే యున్నాడు. ఈతని నడిగి సంగతిఁ దెలుసుకొనియెద. (అని ప్రవేశించి) సుదామా ఎక్కడికిఁ బ్రయాణము.

సుదా—కం॥ రాసక్రీడలఁ బడలిన । స్త్రీసంఘము గోకులమునఁ జేరిచి పితరుల్
జేసెడి నేతల నారసి । మాసన్నిధి కేగుదెంచుమా శీఘ్రముగ౯ 2

అని బలరాముడుగారును బాలకృష్ణుఁడుగారును బంపించినారు.

సునం—అయితె గోకులమున కేగుట కిఁకఁ దొందరపడకుము

సుదా—అదేమి

సునం—నేఁడు గోకులము జనశూన్యమైనది

సుదా—(భయముతో) ఏమిటోయి నిజముకైవ

సునం—నీవువినలేదేమిరామకృష్ణు లేగినతర్వాత నందుఁడు తన్నివిష్టమానసుఁడై స్నేహితులతోయోజించి పిండియారఁబోసినట్లుగాయువెన్నెలలో గోకులబృందావనములమధ్య డేరావేయించి యందు సపరివారంబుగ నీరాత్రిఁ బ్రవేశించెనచట నానావిధములగు ప్రయాణపుసామానులు బండ్లకునింపి వేలకొలదిగఁబెట్టియున్నయవి గోవులును గోపాలురును గోపికలును నందే యున్నవారు.

సుదా—ఈయన తలంపేమి చెప్పుమా?

సునం—ఏమిచెప్పవలె-ఆయనయొస్పష్టముగాఁజెప్పెను. (అని "వినయముప్రీడయుఁ" అను 1 వ పద్యముఁజదువును)

సుదా—ఇట్లగువరుసకు నందుఁడు తత్ప్రతిహత మేమాలోచించినాడు

సునం—దృఢముగాఁ దదభిప్రాయమిది

తే॥గీ॥ మొదటసామాద్యుపాయముల్ మూడుబరపి। శాంతచిత్తునిగాఁజేయుసరణిఁజూతు
పిదపశాంతుడుగాకున్నఁ బిల్లవాంఢ్ర। నుంచుకొనివెంటఁ జేసెదయుద్ధమేనే

సుదా—పుత్రవంతులకీపుత్రవాత్సల్య ముచితమె

ఉ॥అన్నిటిమీదికంటెఁ దనయుండెమనుష్యునకిచ్చుప్రేమ యో
రన్న తలంచ భార్యపయి నంతకునెక్కువయైతనర్చుఁ దా
గన్నకుమారులున్న సరికారు మరెవ్వరుకూడవారికిన్
బున్నరకంబునుండిరహిఁ బ్రోతురుగాదటె వీరు తండ్రులన్

కాని

కం॥ తనబల మెదిరిబలంబును। గనుగొనలే కసురుడైనకంసునితోడన్

రణమొనరించఁగఁబూనుట । గనుగొనఁగా క్షేమకారి కాదనిపించున్ 5

సునం—ఆ-ఎందుకిటనెదవు

తే॥ పుట్టెనెవ్వానివలననీభువనకోటి । పంక్తివదనాదిరాక్షసప్రవరులెల్ల
గిట్టిరెవ్వానివలనమున్ బట్టువదలి । యెవరెరుంగుదు రవ్వాని యాద్యచరిత 6

సుదా—ఈయుత్తరప్రత్యుత్తరములతో నైనకాలక్షేపముచాలు (స్త్రీ)సమూహమును శిబిరసమీపమందేడించి రామకృష్ణులననుసరింతును,

సునం—వీరిప్పుడెందుండిరి నందునాజ్ఞాప్రకారమించుకసేపు మధురాపురీప్రవేశము నుండి విరమింపజేయుటకు నేనుగూడ బయలుదేరితి.

సుదా—(నవ్వి) ఓరీ యెంత తెలివితక్కువవాఁడవురా.

తే॥ మిత్రులును దాము మిళితులై మేనమామ । గారిగృహమునుగనుకాతుకమునవీరు
పొద్దుపొడుపున నేవెళ్ళిపోయినారు । యమునతీరమునన్ విహారములుసలుప 7

సునం—(విషాదముతో) స్వ) ఆహా! వీరువిచారశూన్యులై నందాదేశమునకుఁ బ్రతికూలమే జరిపిరి

ఆ॥ కుర్రతనమునుండి కొంటెలై తిరుగుచుఁ । దల్లి తండ్రి గురుఁడు భ్రాతలేక
యవనిమనిరివీర లయ్యయో దైవంబ । యదుపుజేయ శరణమగును గాతె 8

(ప్ర) రమ్ము మనముకూడయమునాతీరవిహారణశీలురగు వారినేకలియఁబోదము (అని నిష్క్రమింతురు) (ప్రస్తావన)

[అంతట రామకృష్ణులప్రవేశము.]

రా— ఆహా! మహదానందకరమైన యీ ప్రాతఃకాలమున యమునాతీరమెంతశోభగానున్నది. పాపమిది మొన్నటిపర్యంతము వర్షోపద్రవము కలిగియుండె

చ॥ వరదలు వానకున్ మిగులవర్ధిలి మీదికివచ్చి మ్రాకులన్
విరిచెను బక్షులన్ దరిమివేసెను నందులనుండకుండఁగన్

ద్వారగస్వభావనిర్మలతఁద్యాగము జే సెను బంకమూ నెలోక
సిరియరు దేరనల్పులకుఁ జేయనిదుష్కృత మేదియుందెదుర 9

కృ— నిజమునీమాట యిప్పుడయితే శరదృతువువచ్చి సకలముం బాగుపరచినది.

సీ॥ ఆకాశమున మేఘమూపరింపుటలేక స్వచ్ఛమైకనుపట్టె సంతతంబు
గాత్రియంతయు నంతరాయమింతయులేక కడుఁ బండువెన్నెలల్ గాయసాగె
నడుగిడరాకుండనఖిలమార్గంబులనుండినబురదంతయెండిపోయె
రాజహంసలువచ్చి గహి నిర్మలంబులౌనదులలో విహరించ మొదలుబెట్టె
బాగుగావికసించినపద్మముల సు । వాసనల్ గల్గి ఫీచెనువాయువులును
జైత్రయాత్రోత్సవమునకై చాలకాల । మునకుఁదొందరగల్గెఁబో భూపతులకు

రా— (ముందరఁజూపించి హర్షముతో)

తే॥ పిల్లగాలికిఁగదలెడి పెద్దయలల । యుయ్యాలలఁ గేలనమ్మఁజేయుచున్నయట్టి
హంసపంక్తులచేత నీయమునయిపుడు । కమలములదండఁదాల్చినకరణినుండె 12

ఉ॥ ఏటిప్రవాహమందుఁబడియీతలుగొట్టెడిదంతిగండమం
దూటలుఁ బెట్టుదానరఘురినున్న సువాసన కేగు దెంచు మేల్
తేటులుచేయ నూర్థ్వము ప్రదీప్తివహించెను నల్లగల్వపూ
పేటికఁ డెంబుఁ బెట్టుకొని మీఁదవసించుమనున్న చాడ్పునన్ 12

కృ— (స్పర్శసుఖమభినయించి హర్షముతో)

ఉ॥ చంపినవృక్షశాఖలకుఁజక్క నాట్యము నేర్పుచున్ బురీ
సుందరిఘర్మబిందువులుసొంపుగఁబానము సేసిబల్సి ము
న్ముంగుగఁగమ్మతావులను మెచ్చు శ్రమము లెపడుకేంట్ల వెనక్ నీ
మందసమీరముల్ విసరె మన్మథవహ్నిని మండఁజేయుచున్ 13

రా— అబ్బాయీ! బహువిధములగు తత్తచ్చిత్రములంజూచుచుఁ బ్రసంగదోగిణిసుం
డుటచే మార్గాయాసముగూడఁ దెలియఁబడక రాజధానికి శీఘ్రముగా నేవ
చ్చితిమి.

దనకునుద్దండదండభృద్దండమెప్పుడు కొలదిఘాల్లీసకపునుగోల గాఁగఁ
మించుదుళికించి జగమ్మాక్రమించి మించి । తనరెనమ్మేటి భవ్యప్రతాపలక్ష్మి 31

సీ॥ కాలమేఘంబైన ఘనమకో సంఛన్నచంద్రప్రతాపకత నిజ్జగతిఁ బర్వఁగు
నమరాగమైనమానగునకో శీలాలహానంబుఁ గావించి ఫలమొసంగు
యామినీవల్లభుండైన రాజగునకో తనరాదుతేజౌఘునాతయుగుచు
వేలుపుటావైన వెడలెనో కోకొమ్ములెపుడు కుంభగ్రాహ్య మీఁగితలపఁ
ద్యక్తజీవనమైనఁ బత్రావలంబ మాచరించిన నగ్నిముఖాంతరమునఁ
బడినఁ దలక్రిందయిన నేమిప్రతియొ దాన సరణినెన్న బృహత్సేనధరణిపతికి 32

ఉ॥ ఆతఁడపుత్రుఁడౌట నమునాదరమొప్పఁగఁ బెంచె నంత వి
ఖ్యాతగుణాఢ్యులన్ సుతులఁ గాంచియు వారలకన్న నెంతయుం
బ్రీతిదలిర్పనమ్మఁ గడుఁ బెద్దయుమన్ననసేయు మత్స్యమా
యాతముహూర్తమొప్పగునటంచు సబంధుకళత్రమిత్రుఁడై॥ 33

సీ॥ రమణ బ్రాయుదుముత్తరములు తత్తద్దేశపతులకు ఛప్పన్నభాషలెపఁగ
వివరింపుదుము పరోర్వీనాథసంధాన ఘనయుక్తి కౌశలగౌరవములు
ధీరయోధుల కుపదేశింతు మతులదుర్గత్రాణనైపుణీప్రక్రమములు
నీతిశాస్త్రాభినిర్ణీతవైఖరులతోఁ దగవులుదీర్తు ముత్తములు మెచ్చ
పొసఁగ రాజాత్మజాలకు జెప్పుదుము సంఖ్య । హృద్యసాహిత్యగీతాదివిద్యలెల్ల
సకలదేశాగతమనీషి సుకవిజనుల । చొప్పలెరిఁగింపుదుము మహీశునకునెప్పుడు 34

చం॥ ఒకతరిలోకవార్తలను నొక్కతరిన్మృదుగానకౌశలం
బొకతరిసాహితీరసము లొక్కతరిన్ ఘనసత్కథాక్రమం
బొకతరిశాస్త్రవైఖరులు నొక్కతరిన్నిగమోపధానముల్
ప్రకటనచేసి యాధరణిపాలున కూరటచేతు మెంతయున్ 35

ఉ॥ చక్కెరలప్పముల్ మధురసంబును జున్ను రసాయనంబులున్
జొక్కనిమీగడల్ ఫలవిశేషములు న్మనుపున్నెయాన్నదా
నెక్కుడుప్రేమతోడ భుజియింపఁగఁ బెట్టక పుక్కిలింప దా
చొక్కపువర్తనల్ గలిగిశోభిలు షట్టపుదేవి యెప్పుడున్ 36

వ॥ ఇంక మద్గమనకారణంబువిన్నవించెద మవధరింపుము 37

ఉత్సాహ॥ బల్లిదంపు నెవ్వ నొవ్వఁ బొలియున్న యీజగం
బెల్లఁ జూచి తేవఁ బ్రోవ నిందిరేశ్వరుండు దాఁ
గొల్లవాఁడఁ బండులుండుగుజ్జుముంతమావిస్ఫు
యుల్లసిల్లెఁదొల్లి యొల్లియోయనంగ ధాత్రికిన్ 38

గీ॥ తన్మనోహరకోటరాంతరమునందు । నత్యలౌకిక తేజోమహత్త్వమునను
బుట్టితిమిమువ్వురముకీరపుంగవులము । వాణి యతివాణియును మహావాణి యనఁగ

సీ॥ అందుమహావాణియనియెడుమజ్జ్యేష్ఠశుకశిఖామణి కళాస్ఫూర్తినొప్పి
యహరహంబు నపారబహుమానలీలతో వాగ్దేవికరపల్లవమునను౦డు
నా చిల్కఁగని ద్వాదశాబ్దముల్ గానచ్చె నదిగాన బ్రహ్మలోకాంతరమున
కరిగికన్గొనిముద్దులాడి క్రమ్మర నేగుదెంచుచున్నాఁగమీతెరువుచేరి
మరియునిటమీఁదమా రాజమదనుపుత్రి । యమితలక్షణ లక్షణయనఁగ బరఁగు
నట్టికన్నియ కీడుజోడైనవరుని । నరసి వెదకుచు నిపుఁడు మే మచటనచట 40

గీ॥ ఆవరారోహరూపరేఖావిలాస । విభ్రమంబులువర్ణింప విధి కశక్య
మైన నా నేర్పుగతిఁ బురుషాగ్రగణ్య । నీకు నెఱిఁగింపవలసివర్ణింతుఁ గాత 41

చ॥ మెలత మొగంబు చందురుని మెచ్చుఁ గుచంబులు కుందనంపుబిం
దెలకగు సంప్రతుల్ తళుకుదేలెడు కన్నులు బిత్తరంపుగ
ల్వలపొరు గిందునీలపుశలాకలవంగడమారు తీవె తేఁ
టులపదుగందపుం నెరికడున్ బిగియౌజిగి నెన్ని జూచినన్ 42

గీ॥ అరుణపల్లవములఁ బోలు నా పదంబు । నా పదంబులఁ బోలు నయ్యాలకజాతఁ
మలకజాలముఁ బోలు నిత్యముఖలీల । నిత్యముఖలీలఁ బోలు నన్నెలతనడుము 43

సీ॥ మరునివిల్లైనక్కుఁ దుపొరయకుండఁగ నాగెశినవిలాసస్ఫూర్తిఁ జెందుబొమలు
పేరనంటులఁ బెచ్చుపెరుఁగకుండఁగ నంచె భద్రలక్షణములఁ బరఁగుతొడలు
జెలువైన కృష్ణాహి తలయెత్తకుండంగ నడఁచె విరాజితంబైన యారు
సొగసుమీలను మ్రుల్లుచూపకుండ హరించె ఘనరశ్మిజాలవాకన్నుదోయి

యిందుకళలెల్ల గణనకునెక్కకుండఁ । బట్టె బహుళద్యుతుల్ గలఫాలతలము
గండునెమ్ముల బొడచూపకుండఁ జేసె । వితతశుచిపూర్తిగల యలివేణివేణి 44

క॥ చన్నులకొకగుటియె పదా । ర్వన్నెపసిఁడితమ్మిమొగడనన్నిల్ గిన్నెల్
కన్నియపిఱుఁదునకెదురే । చెన్నగుబలుదీవిగలుగు సిరులున్ గిరులున్ 45

గీ॥ అల్పతరమంట యాసరోజాక్షిమధ్య । మెన్నఁదది సుఖమైతోఁచకున్నె పతికి
ఘనతరంబంట యాకంబుకంఠిజఘన । మెన్నసై సహ్యమై తోఁచకున్నె పతికి 46

చం॥ చెలిగళసీమతోడ నెనసేయఁగనొందుదరంబె మానినీ
తిలకము నాభితో సవతుదేసురరంబె లంతాంగిపక్షితో
లలినొకటీడుచూపఁగదరంబె మదిన్ గడుసాహసించి యా
నెలతుకకౌనుతో సరిగణింపఁగఁబూనసుఖంబెయేరికిన్ 47

సీ॥ తారావళులఁబట్టి తారావళులఁ జేయుసత్వంబుఁ జూపె నా సఖి నఖములు
నీరజంబునుఁబట్టినీరజంబుగఁ జేయుసారస్యమెంచె నా చానమోము
మదవారణముఁబట్టిమదవారణముఁ జేయుభద్రతమెరసె నాపడఁతినడక
యాపదాళులఁబట్టియాపదాళులఁ జేయుఘనతనుఁబెనగె నా కాంతవేణి
యెక్కువలయంబులనుదమి నేపుమీర । నెక్కువలయంబులానరించునీక్షణములు
ప్రౌఢిజీవనభంగముల్ ప్రాతిహూల్య । మునుప జీవనభంగముల్ పెసుచు వళులు

సీ॥ బాలపాక్కలి కొక్కబావి జోడంటిమా యిల బరోద్ఘాటనంబులఁ గృశించు
సతిమోమునకుఁ దమ్మి సరియంటిమా భువనంబులోమిగులంగ నాలియయ్యెఁ
గొమ్మపాలిండ్లకుఁ గొండ లీడంటిమా బ్రతుకెల్ల రాకొట్టుపాలు జేసె
వెలఁదిచూపులకుఁ బూవింటిజోదమ్ములు సాటంటిమా విరిపోటులయ్యె
నొగి మహారామపదనిష్ఠనున్న ఘనను । శాఖిశాయితనున్న శైలాఖ్యనున్నఁ
దగఁ బరాశ్రయితనున్నఁ దత్తదంగ । రూపభాగ్యంబులవి చెందనోప వెందు 49

మ॥ వనజాక్షీ తిలకంబుపాక్కలిమహావాప్యాకృతిన్ సంగ్రహిం
చిన మూలంబున నక్షయస్ఫురణచేఁ జెన్నొందు టాశ్చర్యమే
యనఁగా నేల విశేషజాతిసమవాయశ్రీమయంబై వధూ

జనచూడామణ్యమణ్ణియంగమార్దవమునిస్సామాన్యమాటబ్రమే 50

చం॥ అల చెలి లంబకేశనిచయంబునులింపఁదరంబె యయ్యరో
విలసితముఖ్యవర్ణమునుశీడనియద్దియెదానిసాటి గు
బ్బలసిరులన్నఁజోద్యములు భవ్యతరాగ్రతనొప్పనవ్వియే
కొలదులు వానికింకనొనగూడునె యున్నవి యెన్నియేనియున్ 51

కం॥ అన్నలుమోహాలదేవుం। డన్నాతికి లేదు మధ్యమని చెప్పుటకై
సున్నలిఖించినకై వడిఁ। గన్నియకునునాభి వింతకాంతులనమరున్ 52

చం॥ లలితకటీర్ఘుమధ్వజవిలాసమహీధరనాభికందర
స్థలరుహరోమరాజిసముదాత్త తమాల లతాధివాస మాం
సలకుచ చక్రదంపతులు చక్కఁగఁదెచ్చుమృణాళనాళవ
ల్లులగతినొప్పఁ బంకజవిలోచనబాహువు లింపునింపుచున్ 53

చం॥ అలకటి కప్పఁగొప్పఘనహాటకవారిదఘోటకాశ్మముల్
కళుకులుదేరఁజెక్కుసరిగద్దెలునిద్దపువెన్నె నెత్తపుం
బలుకయు నయ్యెఁ గల్కియలప్రాయపుఁగ్రొవ్విరితోటలోన వ
ర్తిలురతికాంతకున్ మొగలిరేకుకటారిమిటారిరాతుకున్ 54

మ॥ అల పుష్పంబులుజెందెఁ బొందుపడ నయ్యబ్జాక్షి హాసాంకురా
త్యలఘుశ్రీలకుఁదక్కువై మిగుల నూనాంకంబుఁ దత్కాంతికాం
క్షల జన్మంబులు పెక్కుసేయఁ బ్రసనాఖ్యం దానఁ జొక్కింపుఁ జా
యలుగల్గన్ సుమసంజ్ఞ నంత సుమనఃఖ్యాతిన్ సుచిత్రస్థితిన్ 55

తే॥గీ॥ అట్టికన్యాలలామంబు నంబుజాక్ష। నీవెవరియింపఁదగుదువు నిక్క మింక
దేవ దేవరనామంబు దెలియనలయు। నన్న నెరిఁగించె శ్రీకృష్ణుఁడనుచు నొకతె

వ॥ అంతనక్కరసార్వభౌమంబు పుఃపునరభివందనంబులాచరించి 57

సీ॥ మంగళంతే ఽఖిలామ్నాయశాఖాశిఖా పల్లవాయితదివ్యభవ్యచరణ
మంగళంతే రమామానినీకుచశైలనీలాంబుదీభవన్నిర్మలాంగ

మంగళం తే నాభిమహితసరసిజపంకేరుహాకర్ణికీకృతవిరించ
మంగళం తే ఽంఘ్రితామరసనిష్యందమకరందధృగిరధనందనీక
మంగళం తే ఽక్షిభావసంప్రాప్తయామి। నిశదినకర తౌల్యపరిక్షమాణ
హస్తగతకీర్తి తేజఃప్రశస్తదీప్త। శంఖచక్రాభరణ దేవసార్వభౌమ 58

చక్రబంధము

శా॥ సత్యాభాలనపేందుమౌళిర చితా సంఖ్యాప్రకార స్తసా
నత్యైష్యస్ఫుభకరాభ్రమభాసరతతస్మాకన్యకాకృష్టధీ
రత్యేకార్ద్రకటాక్షపక్షిరథజైత్రాపిశ్వభూతిద్యు
వాత్యాభూసలిలానలాంబరమయీ వాఃపూరధీరోత్సవా 59

పుష్పబంధము

స్రగ్ధర॥ రామాకామా రమాసంశ్రయ నయజయసంగ్రామసీమప్రమత్తా
ధామాక్షామార్యమాభూధరవరభరణా దారితారిస్వరిభ్య
స్థేమాసామాగమానందితహితవితతాశ్రీకలోకత్రికప్ర
క్రామా శ్యామాబ్దమాలాక్రమవిమలమహాకాయ గేయప్రయత్నా 60

వ॥ అని నుతించి 61

ఉ॥ నీకునభీష్టమేని రమణీయగుణోదయ భవ్యనవ్యలీ
లా కలితాయతాక్షి యలలక్షణనాఁ గలకొమ్మ సమ్మతో
ద్రేకమెలర్పఁగన్ నినువరింపఁగఁజేయుదు రాయబారినై
యో కమలేశ పవమహోత్పలదాస్యమె యోగ్యశమాటచేన్ 62

వ॥ అని సాంత్వకరణంబుగా నక్రూరసార్వభౌమంబు సర్వంబు విన్నవించిన వి
స్మితస్మితవదనుండై యవ్వలపీవిభుండు 63

శా॥ రామాకోమలరామణీయక కథాప్రారంభముల్ నిర్జరాం
ధోమాధుర్యధురీణముల్ మొదల సంస్తుత్య త్వదీయాచ్ఛ వా
చా మార్గంబున నిర్గమించిన విశేషస్ఫూర్తిలో నవ్వి యో
కామాశ్వాన్వయ భూరిభూరితర సౌగంధ్యస్థితిన్ బొల్పవే 64

కం॥ నీవప్రాప్తితపూర్వుఁడు । గా వెలఁది నినున్ వరింపఁగాఁజేయుదు నే
వేవేగ నమ్మఁ బల్కుట । భూవినుతా కొంగుముడియ పోలుఁ దలంపన్ 65

సీ॥ అఖిలవత్సరములు నంబుజాక్షీ వియోగులకు విలంబు లోకగుణసముద్ర
యుభయాయనములుఁ గాంతోరుదుర్విభులకు నుత్తరంబులు విచిత్రోజ్జ్వలాంగ
ఋతువులన్నియు సుందరీదూరులకు శరత్తులు కీరవంశపాథోధిచంద్ర
సకలమాసములు మోహార్తజనులకు జ్యేష్ఠంబు లమలభూయిష్టచరిత
పక్షములు రెండు బహుళములె ప్రాజ్ఞతిలక । తిథుల శేషము దశములు ద్రిక్తతేజ
వారములు సర్వమును గురువారములు ప్ర । సూనశరహయప్రియ వధూశూన్యులకును

చం॥ అలికచయోరురంభల భుజాంచితశాఖల నాభిదీర్ఘికన్
బలితపుగబ్బిగుబ్బ పువుబంతులఁ జెల్వగు నవ్వువెన్నెలన్
గళకులుగుల్కు పల్కునునుగ్రప్పుఁబల్కుల మోవి పానకం
బులఁ దనివందికా కెటులు పుచ్చెద నిట్టివియోగతాపమున్ 67

కం॥ అదికాక యింక నే నా । మదనునితరితీపులకనుమార్పడకే నో
మృదుహృదయ తేఁప్సుధాకర । వదనన్ ఘటియింపఁ జేయవలయున్ వేగన్ 68

కం॥ వలవదు తెలుపఁగ విప్ర । కులతిలకమ నీకుఁ గావ్య గురుతరసరణుల్
తళతళమను రెక్కల తో । వెలసిన సుగపతికిఁ దగటి వీ ననవలెనే 69

వ॥ అని యనురాగవ్యంజకంబుగాఁ బల్కిన నప్పుడు 70

చం॥ లలనకుచంబు లిట్టు కరలభ్యములయ్యెడు నీకునంచు న
చ్చిలుక లరేడు దీవెనలు చేసి యొసంగె సురారిహారికిన్
జలరుహగర్భలోకపదసంగతిరాఁ దన కింద్రుఁడేర్చి సం
బళముగ గట్టునంపనజభవ్యఫలంబులు రెండు మెండుగన్ 71

వ॥ ఇట్లు సమర్పించి దేవా పాంచాదంబరవిలంబంబు లింక నుచితంబులు గావు గా
వున వేడలెద నాజ్ఞాపింపుమని యక్కీరసార్వభౌమంబు పునరభివందనంబొనరించి సా
నుజంబై రత్నగోపురనగరాభిముఖ్యంబునన్ జనియె నంతనిచ్చట 72

సీ॥ చిన్నటనాఁడు కార్చిచ్చు చేఁ జుఱ్ఱఁగాఁ బీల్చిన బింకముల్ బెళుకవయ్యె
సల నాఁడు సుడిగాలి నలయించి పొలియంగఁ జదుపుజంఘాటముల్ సాఁగవయ్యెఁ
బోనాఁడు రాముఁడై బూతంపుఁ జిల్కలఁ గొట్టిన బడబడల్ గట్టువడియె
మునుపు గజేంద్రుఁ బట్టిన కోల్ మొసలిఁ బోవనడఁచు మహాశౌహ ల్ నశువవయ్యె
నపుడు తను నేచుఘన విరహాగ్నియందు । మలయు పవనుని యందు రాచిలుకలందు
మరు సిడమునందు మద్రభూపరకులోత్తమాత్మజాయత్తచిత్తుఁడై నట్టిహరికి 73

చ॥ కమఠకిటిక్షితీశకులఖండనవామనజన్మవాసనా
క్రమమున సంకుచన్నఖతగాంచుచు జీరుధరాతలంబుని
త్యముమఱి రాజనంగలఁగుఁ దద్దయుఁ హానముదాల్చు రుక్మిణీ
రమణుఁడు పంచసాయకశరారుశరాహతిపాతితాత్ముఁడై 74

క॥ నీలాంగుఁడు తుకనన్నత । బాలాజఘనేక్షణములు భావించుకొనున్
నాళీకాస్త్రుఁడు చిత్తము । నేలకుఁ గోలకును దెచ్చు నేర్పరి గాఁడే 75

వ॥ అంతఁ బదంపత్పురకాంతావర్గంబును స్వాతిశయితరూపరేఖాసంపన్న సప
త్నీసమాగమసహితభూతనిజపాండిత్యప్రపంచయైన రుక్మిణి నుద్దేశించి 76

సీ॥ తననఖప్రకరంబు తనకె వాఁడితనంబు చూపెఁగాయని సత్య మోపియాఁడె
తన్నుఁ గట్టఁ గఁద్రాళ్లు తానె తెచ్చునటంచు నతినినారతఁ బల్కె నాసుదంత
నిష్పని యెడిమాత్రనే నోరుపాక్కనాయని చెప్పెఁగాఁ బోలు నని యె భద్ర
మంచిమాటల నాటమాని యోడించుకో వలసెఁ గాయనె జాంబవత్తనూజ
చేయున విఝంక గతజలసేతుబంధ । మిత్రములటంచు బల్కెన మిత్రవింద
యనఁగ నేటికి దైవమన్యత్రచింత । యే త్తనుచుఁ బల్కె యూరార్చెని నతనూజ 77

వ॥ అప్పుడు మాధవుండు శుకపికనికరకోలాహలభీకరంబయిన యవ్వనంబు వెడ
లి నిజమందిరంబుం బ్రవేశించి సముల్లసితపల్లవతల్లజవేల్లితానల్పప్రదేశంబున నెమ్మేను
వాల్చి యక్కీరకులధురంధరుపునరాగమనంబును నిరీక్షించుచుండె నొక్కభంగి నంతని
క్కడ

సీ॥ పరపచేళిమ ఫలాస్వాదనలీలతో బెళిసంపుటఁడవులు వెసలి వెడలి

శతపత్రఘుమఘుమాంచిత జలకేళితోఁ గాటంపుఁగయ్యాలు దాఁటిదాఁటి
రంగత్సముత్తుంగ శృంగవిశ్రాంతితో మెండైనకొండల మించిమించి
తత్రత్యవస్తు సందర్శనఖేలతోఁ గడుపెద్దపల్లెలుఁగటచిగడచి
హర్మ్యాగతగాత్ర గీతభేదాభ్యుదిత । ఘనఘనాఘనవృత్య దగారబర్హి
రుతసముత్క్రాంత్యదంతి కారుణరథాహిబంగయగునాత్మపురిఁజేరెఁబతగపాళి 79

తే॥ రత్నగోపురమీరీతి రాజశుకము । చేరి హర్షంబుతో బృహత్సేనునతని
దేవిఁగని మ్రొక్కి పుత్రపుత్రీగణంబు । నుచితవైఖరి మిగులబహూకరించి 80

శా॥ అంతన్ వారికిబ్రహ్మలోకమున నిత్యంబుంబ్రవర్తిల్లువృ
త్తాంతంబంతయు బూసగుచ్చుగతినత్యంచద్వచస్ఫూర్తితో
నెంతేనింతగఁజెప్పి యిచ్చెమరి వాణీంద్రాదిధార్యంబు ల
శ్రాంతాక్రాంతసుగంధసాంద్రములు భాషాదేవినిర్మాల్యముల్ 81

వ॥ మరియు నక్కీరసార్వభౌమంబు మజ్జన భోజనాద్యుపచారంబుల విశ్రమిం
చి సుఖంబుండ లక్షణాకన్య యేతెంచియిటనియె 82

కం॥ ఓయీ రామన క్రిమ్మర । వే యిటకేతెంతుననుచు వెడలియు నిటు ల
త్యాయతమగునాలస్యము । జేయ నిమిత్తంబునాకుఁ జెప్పుమాయనినన్ 83

చ॥ వినిశుకరాజ మమ్మథుపవేశికియిట్లని చెప్పె వేగఁ ద
ద్ఘనపథపద్ధతిన్ వెడలి క్రమ్మర మేమిటురాగ నేత్రముల్
దనివివసింపఁ దత్ప్రతిఫలత్సురలోకమనంగ నంబుధిన్
గనఁడెగెనొక్కపట్టణ మఖండితమండితధర్మహర్మ్యమై 84

వ॥ మరియును 85

సీ॥ స్ఫారహీరమసారసారవారాభినిర్మితసాలరేఖకు మెచ్చిమెచ్చి
యంబరసరిదంబుచుంబికేతుకదంబకాంబరాద్రితకు లోనలరియలరి
హాటకఖేటకవ్యాప్తనాటకకూటవైచిత్రికొదల యూఁచియూఁచి
రంగదంగణనటత్తుంగతరంగవిస్ఫురితమూర్తికి మదిఁజొక్కిచొక్కి

సీ॥ పుడమినాల్గంటిని నిడువాలుపడగగుంపునను గెత్తుగ మోయుమోపరీఁడు ।
మంచుగుబ్బలిపట్టిమవిసాటు మేటికి ముంజేతిడెమ్మైనముద్దులాఁడు
పసిడిచాయలశాటిపొసఁగఁదాల్చిన మేటిదొరకు మేల్పరుపైనదుండగీఁడు
అన్నివిద్యలకుఁదాపాటుపట్టని జనుల్ సన్నుతింపఁగఁగీర్తిఁగన్నవాఁడు
బడుగుచలిగాలి మేతలపందెకాఁడు । పటలమగు వేయుమోముల పాపరేఁడు
గట్టిగాదీనితరితా్ౕరడు గాఁగలాఁడు । పోయి తెమ్మన్న నుబ్బి యా దాయవీఁడు 95

కం॥ స్వామీ యేమీ మీఁదగు । శ్రీమీరినపలుకులిపుడె చేసెద మోహా ।
క్ష్మామీమామీదిదయం । జామీకరగర్భ సెలవొసంగుము వేడ్కన్ । 96

వ॥ అని యిట్లు

ఉ॥ ఆనతపారిజాతమగు నయ్యజుశాసనమున్ గుభృత్సుతా
జానియనుజ్ఞయుం బడసి సత్వరతంజని దానవేంద్రవై
మానికసంఘముల్ గనెనమందగతిన్ బలిరాజశేఖర
స్థానమహాజనోన్నమితదానపతాకము నాగలోకమున్ 98

సీ॥ కీరముల్ శ్రుత్యర్థసారముల్ సత్కళాపారముల్ రహింగ నభ్యాసన మొనఁగ
శారికల్ వేదాంతకారికల్ మదిలోనికోరికల్ మీర నాక్రుచ్చిచదువ
పైకముల్ సామానువాకముల్ స్వరసూత్రపాకముల్ దప్పక పఠనఁజేయ
హంసముల్ కలుషవిధ్వంసముల్ మునికులాతంసముల్ గరపుతత్వములఁజొక్క
బరగుమేడలువాడలు ఫలరసాలు పసులకెలకులకొలకులు వన్నెమీర ।
నెడలతిలకించి పులకించి నడచిగడచి । ప్రకటరయధాటి బలికిగరంబు దాటి 99

చం॥ ఫణిఫణామణీగణప్రభావిభవాభినవస్ఫురన్నభో
మణిఘృణిపూరపూరితసమస్తదిగంతము భోగికన్యకా
మణిచరణాంబురుట్కటకమంజుఝణంఝణనాదకాంతమున్
బ్రణతజపచ్ఛకుంత మహిపాలనిశాంతముఁ గాంచి యచ్చటన్ 100

సీ॥ వసుమతీసతికి నెవ్వానిఫణాపంక్తులు మణిమయకేళికామంటపములు
వాణీవధూటికి నెవ్వాని సహస్రాస్యముల్ కమనీయనృత్యరంగస్థలములు

వైకుంఠపతికి నెవ్వనిదివ్యభోగంబు లాభోగమృదులశయ్యాతలంబు
వామదేవునికి నెవ్వనినిజాకారంబు కరకాండమండన కంకణములు
చర్చసేయంగనట్టికశ్యపునిపట్టి । భూభరణకర్త నాదిమభోగిభర్త
నర్థిఁదాఁజేరనరిగి సాష్టాంగమెరిగి ।వినుతిజేసెను ఘనత నవ్విబుధజనత 101

మ॥ మురవిద్వేషికి కేళికాశయనమై ముక్తాతపత్రంబునై
సరసామోదవినోదనవ్యజనమై సంజ్ఞాపనావేత్రమై
చరణాంభోరుహపాదుకాయుగళివై సౌలభ్యదివ్యాస్త్రమై
పరమామోదముఁగూర్తునీవ వివిధప్రౌఢిన్ ఫణిగ్రామణీ 102

ఉ॥ కొండికనాఁడె పాదములఁగూర్చి కటిన్ సవరించి యంతదో
ర్దండము జేర్చి కంఠమునరంజిలజేయుచు నిన్ను మేరుకో
దండుఁడు కర్ణపాళి కలతార్పఁగఁ దద్గుణశాలివై మహా
కుండలివై తిగాఁడె నయకోవిదులెన్నఁగఁ బన్నగేశ్వరా 103

సీ॥ అండజాతస్వామివై ప్రసిద్ధికినెక్కి గోత్రోద్ధరణలీలఁగుదురుపరచి
విశదసౌకర్యాంగవిఖ్యాతిగైకొని హరిముఖస్తవనీయగరిమనమరి
వరకళాగౌరవవాక్ప్రియంబొనరించి పరశుభవ్యాపారపటిమమించి
ఘనరసాతలనాయకత్వంబుప్రకటించి రామావతారవిభ్రమముగాంచి
మారుతాశనమున వింతమహిమనొసఁగి కలుషఖండనపాండిత్యమలవరించి
యున్ననాదిమచక్రివై యున్ననిన్ను । సన్నుతింపంగఁదరమె సాక్షాదనంత

అర్థత్రయము

చ॥ పరహృదయాభిరామఘనపద్ధతియున్ శ్రుతిరమ్యభూతిభా
స్వరకరకంపితస్ఫురణజాకరణంబు బదక్రమాత్తసు
స్వరకటకప్రభావమును వర్ణనకెక్కఁగమించుశంకరా
భరణము నిన్నుతించెదము భావములం దనురాగభావమున్ 105

గీ॥ అనుచునెలకొన్నభక్తి నత్యలఘునూక్తిఁ । దననుహర్షంబుననిలింపతతినుతింప
నాత్మనంగీకరించి కార్యంబుఁగాంచి । మనవితెరగెల్లవినుచుఁ దామంచిదనుచు 106

తే॥ సకలజంతువులనునీవు సమతఁజూచి
ప్రకటితాత్ముఁడవై యున్న భద్రమగును
భువి నహింసయెధర్మంబు పురుషవరుల
కనెడివాక్యంబువినవకో యరయవత్స 41

ఆ॥ అయ్యవార లెచటికరిగిననీవప్పు
డదపులేక బడిని నల్లరులను
జేయఁదగదు మునువుజెప్పినవన్నియు
వల్లెవేయుచుండవలెను వత్స 42

ఆ॥ చదువుఁజెప్పునపుడు శ్రద్ధతోఁ జూతసుండి
యర్థ మయ్యవారినడుగవలయుఁ
దెలియనట్టిచదువు దీపంబులేనట్టి
మందిరంబుచంద మొందువత్స 43

ఆ॥ గుడ్డియెద్దు చేనఁ బడ్డవిధంబునఁ
బఠనజేయునట్టి పాఠములను
నపుడెమరచిపోదు రర్థయుతంబైన
చదువు మరుపురాదుకదర వత్స 44

ఆ॥ జనులవదనములనుగనుగొని నీకేమి
పనికిరాని వాని వినుచునుండి
చదువచదువ మరుపుసంభవించు నిజంబు
బహుపరాకు మానవలయువత్స 45

తే॥ బడినినెప్పుడు విడుచు నయ్యెడనెగాక
గడియగడియకుఁబనిఁబూని కదలరాదు
హద్దులేకున్న విద్దెయునబ్బుటెట్లు
తెలిసియట్టులఁజదువగావలయు వత్స 46

ఆ॥ ఆటవిడుపుదినము నందరిగూర్చుక
బంతులాడి పొమ్ముఁ బగులగొట్టు
కొనక దేవదేవుగుణము లుపన్యాస
ములనొనర్చి ప్రొద్దుపుచ్చు వత్స 47

ఆ॥ బడికిఁబోవుపిల్లవానిముఖంబున్న
చందమనెడుమాట మందమతికిఁ
జెల్లుఁ దల్లిదండ్రి యిల్లువీడకుమన్నఁ
బరువుతోలవలయు బడికివత్స 48

ఆ॥ పిల్లవాండ్రుబడికిఁ బిలుచుకపోరాఁగ
దొంగకడుపునొప్పియుం గలదని
మూల్గుచుందు రెవరిమాటకువచ్చును
డమకెమేలు చదువదగును వత్స 49

ఆ॥ చదువుకున్నవారు సభలలోఁగూర్చొని
ప్రౌఢిచూపఁ జనులుప్రస్తుతించు
సమయమందు విద్యసమకూడదని చింత
పడక ముందె చదువవలయు వత్స 50

అ॥ పిన్ననాటనుండి విడువక చదివిన
సన్నుతింపఁబడును జదువకున్న
పన్నెవానిదగ్గి పరులపంచలయొగ్గి
పసులఁగాచుకొనఁగవలయు వత్స 51

ఆ॥ బడినివిడువగానె బాజారులందునఁ
దడవుజేయకీక్ర ద్వరగవచ్చి
యన్నమునకునింట నాగములనుమాని
చదువఁబోవవలెనుగదర వత్స 52

ఆ॥ మిట్టపెత్తనముల మీఱియుండియుఁబొత
ములనుగ్రుంగి చదువబుద్ధిలేక
బడికిదొంగవగుచుఁ బలుపోకలనుబోక
తెలివిగలిగియుండవలయు వత్స 53

ఆ॥ చిన్నతనమునందుఁ జెడుబుద్ధులభ్యాస
మైన ముందు మాన్పవలవిగాదు
చుట్టత్రాగువాని జూదమాడెడువాని
వ్యభిచరించువానివలెను వత్స 54